

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 07, అక్టోబర్ 2025


# ఆర్ఎంపీల హైడోస్

- అర్హత లేని వైద్యం.. ప్రాణ సంకటం!
- ఆసుపత్రులను తలపించేలా క్లినిక్ నిర్వహణ?
- జ్వరాల సీజన్లో ఆర్ఎంపి లతో జాగ్రత్త
- ఆర్ఎంపీలపై సూర్య ప్రత్యేక కథనం..

2 లో..



చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)- ఇవాల్టికి మూడు రోజులయ్యింది... దగ్గు,జ్వరం తగ్గుతనే లేదు మా కొడుకు తెచ్చిన గోలీలను వేసుకుంటున్న ఏం తేడా కనబడటం లేదు.ఇక రేపు కొత్తగూడెం కానీ చంద్రుగొండ కానీ దావఖానాలో చూపించకుంటె అంటున్న నరసయ్య దగ్గుకుంటూ చెబుతుండగానే... అరే నరసన్న కొత్తగూడెం దాకా ఎందుకు మనోళ్లే డాక్టర్లే రెండు సూదులు గుచ్చితే చాలు నీ దగ్గు నీ జరం అన్ని పోతాయి. పో అని రమేష్ చెప్పాడు. నరసయ్య ఊర్లో ఆర్ఎంపీ దగ్గర ట్రీట్మెంట్ తీసుకున్నాడు. రమేష్ చెప్పినట్లే రెండు రోజుల్లో నరసయ్య దగ్గు, జ్వరం వంటి నొప్పులు అన్ని తగ్గిపోయాయి.ఇది ఎలా సాధ్యమని కాస్త చదువుకున్న నరసయ్య కొడుకు ఆరా తీస్తే ఆర్ఎంపి ఇచ్చినవి అధిక డోసు మందులు పేషెంట్ కు భవిష్యత్తులో ఇబ్బంది ఎదురవుతుందని తెలిసినా... ఇలా చాలామంది అర్హత లేని ఆర్ఎంపీలు యాంటీబయటిక్, స్టెరాయిడ్స్ ఇస్తున్నారు.



# పదవుల పంపకాల కాడ మీరా..!? జెండాలు మోసే కాడ మేమా..!?

- పార్టీ ప్రచారంలో పాలుపంచుకునేది కార్యకర్తలు
- ఎన్నికల్లో గెలుపు కోసం సర్వం త్యాగం చేసేది కార్యకర్తలు
- పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూటలు తెచ్చే వారే ఆప్తులు పార్టీలు మారిన వారికి పదవులు
- కష్టపడిన వాళ్లకు ఇంకోసారి చూద్దామని బుజ్జగింపులు
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలు కావాలి
- అధికారంలోకి వచ్చాక కార్యకర్తలను దూరం పెట్టాలి
- అన్ని పార్టీలు అనుసరిస్తున్నది ఇదే తీరు
- ఎన్నికల్లో గెలుపు కోసం అహర్నిశలు పనిచేసేది కార్యకర్తలు
- పార్టీని బలోపేతం చేసేది కార్యకర్తలు జెండాలు మోసేది కార్యకర్తలు

2 లో..

- చాపకింద నీరులా అసమ్మతి సెగలు..?
- లోకల్ బాడీ ఎన్నికల వేళ పార్టీ శ్రేణులకు, ఉనికికి ముప్పు తప్పదా..?
- తాటి అన్నట్లు పార్టీకి కేడర్ దూరం అవుతుందా..?
- తిరుగుబాటు ప్రకటిస్తాం తాటి వెంకటేశ్వర్లు హెచ్చరిక

2 లో..



# పేట బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గపోరు

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విమర్శించారు.పట్టణపరిధిలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అశ్వారావుపేట బిఆర్ఎస్ లో అసమ్మతి సెగలు భగ్గుమన్నాయని, క్షేత్ర స్థాయిలో పార్టీని కేడర్‌ని కలుపుకు పోవాల్సిన వేళ ధిక్కార స్వరం పార్టీని పుంజుకోకుండ పెనుభారం కానుందని బహిరంగ చర్చ జరుగుతున్నదన్నారు.

2 లో..



# గెలుపు గుర్రాలే.. ప్రధాన పార్టీల లక్ష్యం

- స్థానిక సమరానికి ప్రధాన పార్టీలు "సై"...
- మొదలైన స్థానిక అభ్యర్థుల వేట...
- గెలుపుపై ప్రధాన పార్టీల ధీమా
- ఆచితూచి అడుగులేస్తున్న పార్టీలు
- కోర్టు తీర్పుపై ఉత్కంఠ..

2 లో..

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండలం లో 33 పంచాయితీలకు సర్పంచులు,15 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి ఎన్నికకు అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీల వేట మొదలైంది. ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో స్థానికల ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు సై అంటున్నాయి. ఇప్పటికే గ్రామాలలో స్థానికల ఎన్నికల వేడి రాసుకుంది. ఏ నాలుగురు ఒక చోట కలిస్తే ఎన్నికల చర్చే వినిపిస్తుంది. రాజకీయ నాయకులు అభ్యర్థుల బలాభలాలను బేరిజు వేసుకుంటున్నారు. ఎన్నికలు ఏవైనా ప్రధాన పార్టీలలో బలమైన అభ్యర్థిత్వం పాటు ఆర్థిక బలం కూడా తొడవ్వాలన్నది జగమెరిగిన సత్యం. స్థానిక ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి, పార్టీ బలాలు, అభ్యర్థిల మంచి, చెడులు కూడా గెలుపుకి దోహద పడతాయి.



- సమకాలీన రాజకీయాల్లో తనదైన మార్క్
- ప్రజా సేవలో శభాష్ అందరివాడుగా మన్ననలు

# దూసుకుపోతున్న యువనాయకుడు

2 లో..

చర్ల, సూర్య(మేజర్‌న్యూస్) - విద్యార్థి సంఘంతో మొదలై అంచెలంచెలుగా ఎదుగుతూ యువజన నాయకుడిగా అందరి మన్ననలు పొందుతూ అటు రాజకీయాల్లో ఇటు సమాజ సేవలో దూసుకుపోతున్న యువ నాయకుడు.. భద్రాచలం డివిజన్ లోనే సీనియర్ రాజకీయ నాయకులకు, అధికారులకు పరిచయం అక్కరలేని పేరు.విద్యార్థి సంఘం నేతగా పొలిటికల్ కెరీర్ మొదలుపెట్టి ప్రస్తుత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంటూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపును సాధించే దిశగా ముందుకు సాగుతున్న యూత్ ఐకాన్ బోరా పెద్దిరెడ్డి ప్రస్థానంపై ప్రత్యేక కథనం.చర్ల మండలం జిపి పల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బోరా పెద్దిరెడ్డి చదువుకునేటప్పటినుండే స్టూడెంట్స్ యూనియన్‌లో చురుకుగా ఉంటూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారు.ఎస్ఎఫ్ఐలో నాయకుడిగా ఉంటూ ఏజెన్సీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారు.

2 లో..

# పదవులు పంపకాల కాడమీరా ..!?... జెండాలు మోసే కాడ మేమా..!?

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రాను రాను రాజకీయాలంటే యువతలో నిరాశ ఎదురవుతుందని ముఖ్యంగా ఉన్నత విద్యావంతులు రాజకీయాల వైపు ఆకర్షితవంతులు కావడం లేదు. రాజకీయాలు అంటే ఒక యజ్ఞం గా ఉండేది. రాజకీయాలు చేస్తే పదవులు వస్తాయని ఆశ ఉండేది కానీ ఇప్పటి రోజుల్లో పదవులు ఎవరికి వస్తాయో! ఎప్పుడు వస్తాయో! ఎలా వస్తాయో! ఎవరికి రావాల్సిన పదవులు ఎవరు పొందుతారో ! ఎందుకు పొందుతారో! ఎలా పొందుతున్నారో! కూడా తెలియనంత సీక్రెట్ గా పదవులు పొందుతున్నారు. దాంతో జండా మోసిన కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొంటుంది . గతంలో పార్టీ మారే నాయకులు పెద్దగా ఉండేవారు కాదు. సిద్ధాంతాలు వదిలి మరో పార్టీలో చేరే వారు తక్కువగా ఉండేవారు. పదవులు రాకపోయినా సరే అదే పార్టీలో ఉంటూ వచ్చేవారు కానీ ఇప్పుడు నాయకులు కార్యకర్తలు పరిస్థితి మారిపోయింది. ఎవరు ప్రాధాన్యమిస్తే వారు పార్టీలోకి వెళ్తున్నారు ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ పార్టీలోకి వెళ్తున్నారు మళ్ళీ అధికారం మారగానే మళ్లీ నీ సిగ్గుగా సొంతగూటికి అని చెప్పి చేరిపోతున్నారు. మళ్లీ పదవులు పొందుతున్నారు ఇలా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులు అంతో ఇంతో బాగుపడుతున్నారు పదవులు పొందుతున్నారు, నాయకులుగా వెలుగుతున్నారు. అంతేకానీ ఆది నుండి జండా మోసిన కార్యకర్త అడుగడుగున మోసపోతున్నాడు రాజకీయాల్లో ఆగమవుతూ తమ జీవితం నాశనం చేసుకుంటున్నారు. బయట గొప్పలు చెప్పుకోవడానికి అలవాటు పడి రాజకీయాలు వధువులుకోలేకపోతున్నారు అప్పులు చేసి నాయకుడిగా చలామణి కావడం మానుకోలేకుండా ఉన్నారు నిత్యం తెల్ల బట్టలు వేసుకోవాలి ఉదయాన్నే రాచకార్యం వెలగబెట్టినట్టు ఇంట్లో నుంచి వెళ్ళాలి అంతే ఇంట్లో ఉన్న వాళ్ళు తింటున్నారా! తినడం లేదా! తనకోసం ఎదురు చూస్తున్నారా లేదా అన్న ఆలోచన ఉండదు. రాత్రి దాకా నాయకులకు భజన చేసుకుంటూ ఉండి. రాత్రి ఇంటికి చేరుకోవడం మళ్ళీ తెల్లవారిందంటే వెళ్ళిపోవటం ఇంతకన్నా కార్యకర్తలు చేసేదే లేకుండా పోయింది. పోలీసు నిర్బంధాల మధ్య రాజకీయం చేసినా కేసులు ఎదుర్కొన్న పోలీస్ దెబ్బలు తిన్నా. కేసులకు ఎన్ని డబ్బులు ఖర్చైనా పార్టీ అధికారంలోకి వచ్చాక పదవి వస్తుందా రాదా అని నాయకులు చేతుల్లో ఉండదు. నాకే పదవి అని చెప్పుకునే పరిస్థితి నాయకులకు ఉండదు ఒకవేళ ఎమ్మెల్యేను మంత్రిని గట్టిగా నిలదీస్తే ఇంకోసారి చూద్దామని బుజ్జగిస్తున్నారు. ఏ పార్టీలో ఉన్న కార్యకర్తలకు ఇలాంటి పరిస్థితే. ఇలా కార్యకర్తల జీవితాల్లో విషయాలు నింపుతున్నారు దీనివల్ల కార్యకర్తలు నిరాశ కు గురిఅవుతూ.... పదవులు పంపకాల కాడ మీరు జెండాలు మోసే కాడ మేమో అని ప్రశ్నిస్తున్నారు .

# దూసుకుపోతున్న యువ నాయకుడు







అనంతరం అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ సంస్థ భద్రాచలం డివిజన్ ఛైర్మన్ గా ఏజెన్సీలోని ప్రజల హక్కుల కోసం ఎనలేని కృషిచేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి రైతాంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణా వ్యవసాయ సంక్షేమ సంఘం స్థాపించి ఎవిటి సంస్థకు వ్యతిరేకంగా మిర్చి ధర విషయంలో రైతులతో కలిసి పోరాడి మద్దతు ధర సాధించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా రైతుల సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నారు.

**-రాజకీయాలు వేదికగా ప్రజాసేవ**

అన్ని వర్గాల ప్రజలకు మేలు కలగాలన్నా, సేవ చేయాలన్నా రాజకీయాలే సరైన వేదిక అని గుర్తించి కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో చేరి తనదైన మార్క్ చూపుతూ అనతి కాలంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తూ సీనియర్ నాయకుల మన్ననలు పొందారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోసం కష్టపడి ఆయన విజయంలో కీలకపాత్ర పోషించారనడంలో అతిశయోక్తి లేదని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. రాజకీయంగా ఎదిగితే ప్రజలకు మరింత దగ్గరగా ఉండొచ్చని ప్రజాసేవ చేయొచ్చనే ఉద్దేశంతో నాటినుండి నేటివరకు పొదెం వీరయ్య ప్రియ శిష్యుడుగా ఉంటూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అందరికీ చిరపరిచితుడుగా ప్రజా సమస్యల పరిష్కారానికి సీనియర్ నాయకుల సహాయంతో కృషి చేస్తున్న పెద్దిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తించి 2024వ సంవత్సరంలో భద్రాచలం డివిజన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసారు.

**-అందరికీ ఆప్తుడు.......**

ఎస్ఎఫ్ఐలో పని చేసేనప్పుడు కమ్యూనిస్టు నాయకులతో, వ్యవసాయ సంక్షేమ సంఘం ద్వారా బిఆర్ఎస్ నాయకులతో, యువజన నాయకుడిగా కాంగ్రెస్ నేతలతో ఏర్పడ్డ పరిచయాలను కొనసాగిస్తూ వారందరితో సత్సంబంధాలు నెరుపుతూ పెద్దిరెడ్డి అందరివాడుగా మన్ననలు పొందుతున్నాడు. నియోజకవర్గంలో అతడు తెలియని రాజకీయ నాయకులు ఉండరంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలతో పాటు తోటి యువకులతో కలసి ఉత్సవాలు నిర్వహించడం, ఆరోగ్య పరమైన సమస్యలు ఉండి ఆర్థిక స్తోమత లేని వారికి ఆర్థికంగా తోడ్పడడం వంటి కార్యక్రమాలు చేస్తూ రాజకీయ, సేవారంగాల్లో దూసుకుపోతున్నాడు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆశీస్సులతో శక్తి వంచన లేకుండా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో తనదైన మార్క్ చూపిస్తాడని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేయడం విశేషం.

# పేట బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గపోరు

బలమైన నాయకత్వం, మండల అధ్యక్షులు లేమితో అశ్వారావుపేట బిఆర్ఎస్ సతమతమవుతున్నదన ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తికి మండల పదవి అప్పచెప్పలని ఇన్చార్జి అనుకోగా, అది జీర్ణించుకొని మెజారిటీ కేడర్ వ్యతిరేకిస్తున్నట్లు బిఆర్ఎస్ వర్గాల్లో చర్చ కొనసాగుతున్నదని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ మీటింగ్‌లు నియోజవర్గ, మండల స్థాయిలో పెట్టే మీటింగ్లు మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు తోటలో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. మండల నియోజకవర్గ స్థాయిల్లో ముఖ్యనాయకులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత జిల్లా ప్రెసిడెంట్, నియోజవర్గ ఇన్చార్జ్ అని చెప్పుకునే నాయకులకు బాధ్యత ఉందా లేదా అని ప్రశ్నించారు. మాకు పదవులు లేవా మేము కార్యకర్తలం కాదా అని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆరోపించారు. జిల్లా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పార్టీని తొత్తులతో నియంతృత్వ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అధిష్టానం పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రజాభిప్రాయం మేరకే స్థానిక ఎన్నికల్లో నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

**-అధికార పార్టీ జారే, జూపల్లి కేడర్ లో డబుల్ జోష్**

అధికార పార్టీ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సభ్యుల నియామకంపై దృష్టి సారించి ఆ పనుల్లో మునిగి తేలుతున్న వేళ బిఆర్ఎస్ అసమ్మతి సెగలతో సతమతమవుతుంటే, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడానికి సిద్ధమవుతుంది. తమ నాయకుడు జూపల్లి రమేష్ అమెరికా పర్యటన నుండి నేడు అశ్వరావుపేట రావడంతో పార్టీ కార్యకలాలపాలపై జూపల్లి నిర్ణయానుసారం రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడానికి కేడర్ సిద్ధమవుతుంది.

# ఆర్ఎంపీల హైడోస్!

ఇవేవీ తెలియని వారి వైద్యాన్ని గుడ్డిగా నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తెలంగాణ క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ యాక్టివ్ 2010 ప్రకారం రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లు గ్రామాల్లో అత్యవసర సమయాల్లో ప్రాథమిక చికిత్స అందించడానికి మాత్రమే అర్హులు. వారి ప్రధాన విధి ఫస్ట్ ఎయిడ్ చేసి రోగిని సమీప ఆస్పత్రికి తరలించడం. తమ క్లినిక్లను ఆసుపత్రులు నర్సింగ్ హెూమ్లు, లేదా మెడికల్ హాలుగా పేర్కొనడం పేరు ముందు డాక్టర్ ఉపయోగించడం ఇన్ పేషంట్లను చేర్చుకోవడం నిషేధం. అయితే కొందరు ఆర్ఎంపీలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ చిన్నపాటి ఆసుపత్రులను నడుపుతున్నారు. ఇటువంటి వారిపై దాడులు చేసి బయటపెట్టాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు..

**-అనర్హత వైద్యంతో ప్రమాదం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు చండుగొండ మండలంలో కొందరు ఆర్ఎంపీలు తమ అనహరతలను మీరి వైద్యం చేస్తున్నారు. ఎంబిబిఎస్, ఎండి, ఎంఎస్, గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్ స్థాయిలో మందులు రాస్తూ రక్తపోటు మధు మోహం మాత్రలు సూచిస్తున్నారు. అదేవిధంగా కొందరు ఆర్ఎంపీలు సంతానం లేని చికిత్సలు మగ పిల్లల జననం కోసం మందులు ఇస్తున్నారని సమాచారం? జోరుగా వినిపిస్తుంది. దీనిపై జిల్లాకు సంబంధించిన అధికారి మండలంలో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..

**- జాగ్రత్త సుమా..**

ప్రస్తుతం వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గుబట్టి వ్యాధులు సర్వసాధనంగా కనిపిస్తున్నాయి. ఈ సీజన్లో కొందరు ఆర్ఎంపీల వద్ద మండల కేంద్రంలోని ప్రముఖ ఆసుపత్రులకు సమానమైన రద్దీ కనిపిస్తుంది మోతాదుకు మించి మందులు ఇవ్వడం వల్ల రోగులు త్వరగా తగ్గినట్లు కనిపించిన దీర్ఘకాలంలో అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది స్థానికులను ఆర్ఎంపీల వైపు ఆకర్షించుకున్నప్పటికీ దీర్ఘకాల పరిమణాలను వారు గుర్తించడం లేదు. ప్రజలు అరత లేని ఆర్ఎంపీల వద్ద చికిత్సలు తీసుకోకుండా ధ్రువీకరణ పొందిన వైద్యులను ఆశ్రయించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చికిత్స అందించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

# గెలుపు గుర్రాలే... ప్రధాన పార్టీల లక్ష్యం

కొంత ఆలస్యంగా జరుగుతున్న ఈ స్థానిక ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ ప్రక్రియతో అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాములా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పక్షం రెండు సంవత్సరాల పరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఇచ్చిన హామీల అమలు, అధికార పక్షం వంటి అంశాలపై ప్రజల్లోకి తీసుకెళ్లి అవే గెలిపిస్తాయని ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. స్థానిక సమస్యలు, స్థానికంగా బలమైన నాయకత్వం తమను గెలిపిస్తాయన్న ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ధీమాతో ఎన్నికలకు సన్నద్ధమవు తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మద్యే ప్రధాన పోటీ నెలకుంది. బిజెపి, వామ పక్ష పార్టీలు బరిలో నిలిచి తమ సత్తా ను నిరూపించు కొనున్నాయి. అయితే ప్రజలు ముఖ్యంగా ప్రధాన పార్టీలు ఈనెల ఎనిమిదో తారీఖున కోర్టు తీర్పు కోసం ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నాయి. కోర్టు తీర్పు, రిజర్వేషన్ల మార్పు అనే అంశాలపై ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పెనుబల్లి మండలంలో ఎంపీపీ పదవి ఎస్టికి కేటాయించడంతో ఎంపీపీ అభ్యర్థి ఎంపిక ప్రధాన పార్టీలకు కీలకం కానుంది. కొండ్రుపాడు, ఏరుగట్ల ఈ రెండు ఎంపీటీసీ స్థానాలను ఎస్టీలకు కేటాయించారు. కారాయిగూడెం, పెనుబల్లి ఎంపీటీసీ స్థానాలను జనరల్ కేటాయించారు. స్థానిక అభ్యర్థులు ఎంపీపీ పదవికి పోటీలో ఉంటారా... స్థానికేతర అభ్యర్థులను రంగంలోకి దించుతారా... అన్న చర్చ మొదలైంది. పెనుబల్లి మండలం ఎంపీపీ పదవికి ఎస్టి కి కేటాయించడంతో విద్యా అర్హత, అంగ బలం, అర్థ బలం, రాజకీయ ప్రస్థానం, పాలనధక్షత వంటి అంశాలపై అభ్యర్థి ఎంపిక కీలకంగా మారింది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు రాజకీయ చదరంగ వ్యూహాలు, ఎత్తులకు పై ఎత్తులను తెలియాలంటే మరికొన్ని రోజుల వేచి చూడాల్సిందే...ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో అన్ని రకాలుగా సిద్ధంగా వున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపి ఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. సోమవారం సారపాకలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో 17 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి స్థానానికి సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు మండల కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం రైతుల కోసం కార్మికుల పట్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హక్కుల కోసం పోరాడు తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. నిరంతరం సిపిఎం ప్రజల తర ఫున పోరాడుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకుని సర్వేలు నిర్వహిస్తూ సమస్యను పరిష్కారం అయ్యే విధంగా సిపిఎం పోరాడుతుందని పేర్కొన్నారు.కార్మికుల పట్ల రైతాంగం పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పైన నిత్యం ప్రజల తరఫున పోరాడుతున్నామని ఆయన అన్నారు.అంతేకాకుండా మండలంలో పోడు భూముల సమస్య పైన గిరిజనల పక్షాన సిపిఎం నిలబడిందన్నారు. ఫారె స్ట్ అధికారులు పత్తి చేలు పంటను నష్టపెడు తున్న తరుణంలో సిపిఎం అండగా వుండి, వారి తరఫున పెద్ద ఎత్తున పోరాటాలు,ఉద్యమాలు చేస్తుందన్నారు. సిపిఎం అందుకు పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం చేసే విధంగా, ఉంటుందని,సిపిఎం అభ్యర్థు లకు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బులు తోటి మందు సీసాల తోటి ఓట్లు కొనుక్కొని గెలిచిన తర్వాత ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పోయే పరిస్థితి ఉందని ఆ యన పేర్కొన్నారు. సిపిఎం ప్రజలకు అండదం డలు ఇస్తుందని, కచ్చితంగా గెలిపించిన ప్రజ లకు నిరంతరం ప్రజాసేవ చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నా రు. ప్రజా ఉద్యమంలో పోరాటంలో నిరంతరం ప్రజల తరఫున సిపిఎం పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాండ వుల రామనాథం, పాపినేని సరోజన, అబిదా, భయ్యా రాము, గుంటక కృష్ణ,రాయల వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల కౌంటర్ ఏర్పాటు

## -మున్సిపల్ కమిషనర్: బి.నాగరాజు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగినదని కమిషనర్ బి . నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను కార్యాలయమునకు వచ్చి రాతపూర్వకంగా తెలియజేయవలసిన అవసరం లేదని ఫిర్యాదులు నమోదు కొరకు ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ 6309318976కు నేరుగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయుటకు వీలు కల్పించడమైనదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఫిర్యాదు అందిన వారం రోజులలో పరిష్కరించడం జరుగుతుందనీ తెలియచేశారు.ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 వరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజకం

## -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
## -పాల్వంచ మండలంలో కొత్వాల విస్తృత పర్యటన



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజక మైనవని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం, సూరారం, లక్ష్మీదేవి పల్లి, బసవతారక కాలనీ లలో సోమవారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ పథకం, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యం క్వింటాకు రూ 500 ల బోనస్,రైతు బీమా పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు చేపట్టిందన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్,చిన్నంశెట్టి లక్ష్మీనరసయ్య,దేవిలాల్, కలగట్ల నాగిరెడ్డి,గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి,సామా వెంకటరెడ్డి,పిట్టల రాము,ధర్మసోత్ ఉపేందర్నాయక్, ఆడెపు చిన్న వెంకటరామయ్య ,ఇమ్మడి వెంకన్న, అజ్మీర జగదీష్, దేవి, రాజశేఖర్, అంకయ్య, భూక్య శంకర్,చాపా ఎర్రయ్య, దేవా, హుస్సేన్, భూక్య కిషన్, భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యస్ఐ సాయి కిషోర్ రెడ్డి కుమారుడి అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి.



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- దమ్మపేటలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సాయి కిషోర్ రెడ్డి కుమారుడి అన్నప్రాసన వేడుకలు ఎస్ ఐ జన్మస్థలం అయినటువంటి ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని అన్నప్రాసన వేడుక జరుపుకుంటున్న చిరంజీవిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేడుకకు విచ్చేసిన పలువురు సన్నిహితులను పైడి ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సీనియర్ పాత్రికేయులు చిక్కాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాసాని నాగప్రసాద్, కలకోడమి సొసైటీ చైర్మన్ నరసింహారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి..

## -ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి..



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్నికల నియమావళి అనుగుణంగా వ్యవహరించాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ ఈడూరి జగదీశ్వరితో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పలు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఈనెల 27న, సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికలు నవంబర్ 4న జరుగుతాయన్నారు. మండల వ్యాప్తంగా 6 ఎంపీటీసీలు ఒక జడ్పిటిసి, 10 సర్పంచులు 98 వార్డు నెంబర్లకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు నామినేషన్లు ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరిస్తారాన్నారు. సర్పంచులు వార్డు మెంబర్లు ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు నామినేషన్లు తొట్టిపంపు,అన్నపురెడ్డిపలి,మర్రిగూడెం పంచాయతీలు అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం, పెంట్లం, నరసాపురం, అబ్బుగూడెం, ఊటుపల్లి పంచాయితీలు నరసాపురం పంచాయతీ కార్యాలయం, పెద్దిరెడ్డిగూడెం, గుంపెన, భీమునిగూడెం పంచాయతీలు పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు అందజేయాలన్నారు. ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, సర్పంచులు వార్డ్ మెంబర్లు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతాయన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున,ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదాల వెంకటేశ్వర్లు, భూక్యా చెన్నయ్య, టిడిపి మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, సిపిఎం మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం,సిపిఐ మండల కార్యదర్శి ఉకే నారాయణ, బిఆర్ఎస్ నాయకులు వడ్డే సత్యం, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ టెన్నిస్ కు అరుదైన గౌరవం అందిస్తున్న అన్నం

పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- గుంటూరు ఓపెన్ మాస్టర్ డబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో పాల్వంచకు చెందిన అన్నం వెంకటేశ్వర్లు, పార్ట్నర్ 60ం విభాగములో విజేతలుగా నిలిచారు. ఇటీవల కాలంలో సెప్టెంబర్ లో జరిగిన హైదరాబాద్ ఓపెన్ నేషనల్ టెన్నిస్ ద్వితీయ స్థానమును, ఏప్రిల్ లో జరిగిన ఖమ్మం ఓపెన్ టెన్నిస్ విభాగంలో విజేతగాను, మేలో జరిగిన బెజవాడ ఓపెన్ టెన్నిస్ రన్నర్స్ గాను నిలిచారు.అన్నం వెంకటేశ్వర్లు తరువాతి తరాలకు టెన్నిస్ క్రీడాకారు ఆదర్శంగా నిలుస్తూ, తమ అనుభవ పాఠాలను పిల్లలతో పంచుకుంటూ, ఆటలోని మెలుకువలు నేర్పుతారని పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ కోరుకుంటున్నారు.



# కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఓటర్ కు అందజేస్తాం

**-బిఆర్ఎస్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేస్తా**
**- జిల్లా అధ్యక్షులు రేగా**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీల అమలు పరచడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బాకీపడ్డ ఆరు గ్యారెంటీల కార్డును ప్రతి ఓటరుకు అందజేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ళబుచుతుందన్నారు. గడిచిన 20 నెలలోనే రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ఏ అభివృద్ధి చేశారో చూపాలని డిమాండ్ చేసారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన ఏ సంక్షేమ పథకం ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరిగితే బాకీ పడ్డ సంక్షేమ పథకాలను ఇవ్వాలని ప్రతి ఓటరు అడగాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పినపాక నియోజకవర్గం కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వాటిని క్యాన్సిల్ చేయించారు కానీ కొత్త నిధులను రాబట్టడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు దండుకోవడానికి చూస్తున్నారని ప్రజలు వాళ్ళ మాయమాటల్లో పడి మళ్లీ ఇబ్బందులకు గురి కావద్దని ఆయన అన్నారు. మహిళలకు యూరియా బస్తా ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని అనడం ఎంతో హాస్యాస్పదమన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ రైతు సమన్య సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, పార్టీ సీనియర్ నాయకులు వట్టం రవి, గడ్డం వీరన్న, ఏదూర్ల బుచ్చి రాములు, కుంజ నాగేశ్వరరావు, తాటి కృష్ణ, మల్లయ్య, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, పొంబోయిన సుధాకర్, రామటంకి అనిల్, గొగ్గల రాంబాబు, పాయం శ్రీను, సుతారి సత్యం, సిహెచ్ వీరన్న, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, గుగులోత్ వీరు, ఈసం సుధాకర్,బుఖ్య శ్రీను, జనగం లక్ష్మయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని కూలీలకు ఈ-కెవైసి అప్ డేషన్ తప్పనిసరి

**- ఎంపీడీఓ రవి**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలోని జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన జాబ్ కార్డులు కలిగిన వేతన కార్మికులు ఈ-కెవైసి అప్ డెషన్ ను తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపీడీఓ తాళ్లూరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-కెవైసి ని తమ గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా అప్‌డేషన్ చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ-కెవైసీ అప్‌డేషన్ చేయించని కూలీలను ఉపాధి హామీ పథకంలొ పనులు చేయడానికి,పనులు పొందడానికి అనుమతి పొందడం జరగదని తెలిపారు. అప్ డెషన్ చేయించని కూలీలకు వ్యక్తిగత పనులను మంజూరు చేయడం జరగదని పేర్కొన్నారు.మండలంలోని ఉపాధి పని జాబ్ కార్డు దారులు తమ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే సంప్రదించి త్వరితగతిన ఈ- కెవైసీ అప్‌డేషన్ పూర్తి చేయించుకోవాలని తెలిపారు.జాబ్ కార్డు ఉండి చనిపోయిన వ్యక్తుల వివరాలు, వివాహాలు జరిగి వెళ్లిపోయిన మహిళల పేర్లు మొదలైన వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్‌కు తెలియపరచి జాబ్ కార్డు నుండి వారి పేర్లను తొలగించుకోవాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## కోడిపందేల స్థావరాలపై పోలీసుల దాడి

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వారావుపేటలో కోడిపందేలు స్థావరంపై పోలీసులు సోమవారం దాడులు చేశారు. ఎస్ఐ యయాతి రాజు కథనం ప్రకారం పోకల బజార్లో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. కోడిపందేలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. సంఘటన స్థలంలో రెండు కోడి పుంజులు, రూ 10,600లు ,మూడు మొబైల్ ఫోన్లు,ఒక ద్విచక్ర వాహనం పట్టుబడినట్లు తెలియచేశారు.

## ఎస్సై కుమారుడి అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న బొగ్గుల సాయి కిషోర్ రెడ్డి దివ్య దంపతుల ద్వితీయ కుమారుడి అన్నప్రాసన వేడుకల కార్యక్రమం ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి స్వగ్రామం అయినటువంటి తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి దమ్మపేట ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్, క్లబ్ సెక్రటరీ బజ్జూరి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, ప్రచార కార్యదర్శి బొబ్బిలిరాకేష్, కోశాధికారి యండి సాలార్, ప్రధాన సభ్యులు షేక్ ఖాసీం, మొహమ్మద్ అబ్దుల్ వసీం, బేతి ఆనంద్, నడ్డి సాయికుమార్, చాడే శ్రీనివాసరావు గుప్తా, సిలారపు ముక్తేశ్వరరావు, గోళ్ళ వెంకటేశ్వరరావు, నూనె హనుమంతురావు,డొక్కా గోపి, నాగేంద్రరావు,లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ప్రతిష్ట



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ జీవద్వజ శిఖర ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో మూడు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరిగింది. పూజారులు కేతముక్కల పవన్ కుమార్ శర్మ, శ్రీరంగం సనత్ బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం యంత్ర -ప్రతిష్ట, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ట నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా నైవేద్యం వండుకుని బోనాలతో అమ్మవారికి సమర్పించారు. దీంతో పాటు హెూమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో మూడు రోజుల పాటు పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పోలు కనకయ్య, రాజేశ్వరి, పోలు రమేష్, రేణుక, రిత్విక్, నాగరోహిత్, ఆలయ కమిటి సభ్యులు తిరుకొల్లూరు వెంకటేశ్వర్లు, కోడూరి శ్యామ్, యసారపు సురేష్, మానాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారుల నియామకం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ మరియు ఎంపీటీసీ ఎన్నికలను నిష్పాక్షికంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు వివిధ విభాగాల నోడల్ అధికారులను నియమించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతీ దశలో సమన్వయంతో పనిచేసి, విధి నిర్వహణలో ఏ లోపం చోటు చేసుకోకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులు అందరు ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణతో, సమయపాలనతో పనిచేసి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

## న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య..

**-న్యాయమూర్తిపై దాడి పట్ల ఖండన**
**-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)- సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నట్లు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది యెర్రా కామేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు,సామాజిక ఉద్యమ కారులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు, మొత్తం న్యాయవ్యవస్థపై, న్యాయ స్వాతంత్ర్యంపై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోర దాడి అని భావిస్తున్నామన్నారు. ఈ దుశ్చర్య న్యాయవృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి, న్యాయస్వాతంత్ర్యాన్ని క్షీణింపజేయడానికి చేసిన కుట్రగా భావించాలని, దీనిని కఠినంగా ప్రతిఘటిస్తున్నామన్నారు. న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమని ప్రజలందరూ న్యాయవ్యవస్థను విశ్వసిస్తూ ప్రజలందరూ నిరసన తెలపాలని కోరారు. న్యాయమూర్తులపై దాడి అంటే, న్యాయం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై దాడి అని, న్యాయవృత్తి గౌరవం రక్షణలో మనమందరం ఏకమై నిలుద్దామని,మతోన్మాదుల దుశ్చర్యలు నశించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్ దరఖాస్తుల స్వీకరణ



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండల జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో చుంచుపల్లి మండల నాయకులు బోదాసు కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఐఎన్ టియూసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని మండలంలోని గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల నాయకులు రాయల శాంత్తయ్య,కూన్సత్ కిషన్,పల్లెపు వెంకన్న, మొగిలి శెట్టి నాగేశ్వరావు, కృష్ణారావు మాజీ ఉపసర్పంచ్, తాటి వెంకటేశ్వర్లు, హలవత్ రుక్మిణి, కుంచెం వెంకటేష్, పల్లి ప్రణయ్,గాంధీ, గణేష్, బానోత్ బుచ్చు, సోప్పరి సుధాకర్, గన్నేర్ల రాకేష్, మ డికంటి మణికంఠ, ప్రశాంతి నగర్,3 ఇంక్లైన్, 4ఇంక్లైన్,పెనుబల్లి, గ్రామపంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రేసీ కాలేజ్, ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, బారుగూడెం లోని మహ్మదీయ కళాశాలల నందు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. స్థానిక సంస్థలకు ఎన్నికల తర్వాత భద్రత, స్ట్రాంగ్ రూమ్ లలో పోలీసు బందోబస్తు, సీసీ కెమెరా ఏర్పాటు, పార్కింగ్ ఏరియా, కిటికీలకు తలుపులకు జాలీల అమరిక, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా లైటింగ్ పటిష్టమైన ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, గ్రేసీ కళాశాల లో కొణిజర్ల, వైరా, చింతకాని మండలాలు, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు సింగరేణి, కామేపల్లి, రఘునాథపాలెం మండలాలు, మహ్మదీయ కళాశాల నందు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం రూరల్ మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభగల విద్యార్థులను ఆదుకుంటాం

**- విద్యార్థులకు రూ 30.000 లు ఆర్థిక సాయం**

**-డాక్టర్కాపామురళీకృష్ణ**

**వైరా సూర్య ఆర్సీ ః**



వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు గ్రేట్ విజన్ అధ్యక్షులు జాల పుల్లారావు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ ఆర్థిక సహాయంతో 30 వేల రూపాయలను కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఏన్కూరు కు చెందిన మేడి నాగేశ్వరికి రూ10.000మరియు గ్రూప్ డి లో ఖమ్మంలో రైల్వే కోచింగ్ తీసుకుంటున్న కొట్టే రామకృష్ణకు రూ 10.000 లను బాసరలో ఐఐటి మూడో సంవత్సరం చదువుతున్న తాటిపల్లి శివ సాయికి రూ10.000 లను వైరా సాయిబాబా మందిరంలో లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుల్లో రాణిస్తున్న విద్యార్థిని విద్యార్థులను ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులను ఎంతోమందికి సహాయం అందించామని అదే విధంగా జీవితంలో స్థిరపటానికి అనేక మందికి కోచింగ్ నిమిత్తం కూడా సహాయం అందించామని ప్రతిభగల విద్యార్థులను ఎల్లవేళలా ఆదుకు ంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు కార్యక్ర మంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్బు కోశాధికారి గద్దె నీరజ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ గంగవరపు కిషన్ గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ కొంకి మల్ల విశ్వేశ్వరరావు మాదినేని సునీత ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ కోటయ్య కొల్లా రాంబాబు పాల్గొన్నారు.



# వృత్తి ధర్మానికి నిలువుటద్దం డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**-రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు ఆపన్నహస్తం**

**- స్వయంగా ఆసుపత్రికి తరలించి చికిత్స పర్యవేక్షణ**

**-తన కారునే అంబులెన్స్‌గా మార్చి ప్రాణం కాపాడిన వృత్తి విధేత**





**ఖమ్మం వైద్యభాగం సూర్య:**
మానవత్వం ఇంకా బ్రతికే ఉందని నిరూపించారు ఖమ్మం ప్రభుత్వాసు పత్రి డీసీహెచ్ఎస్ కేశగాని రాజశేఖర్ గౌడ్. ప్రమాదంలో గాయపడిన ఓ మహిళా ఉపాధ్యాయు రాలిని చూసి క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. పెద్దగోపతి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తున్న మాధవి సోమవారం సాయంత్రం విధు లు ముగించుకొని ఖమ్మం బయలు దేరారు. మార్గమధ్యలో వి.వెంకటాయ పాలెం గ్రామ స్టేజీ వద్ద ఆమె ప్రయాణిస్తున్న స్కూటీకి కుక్క అడ్డుగా రావడంతో స్కూటీ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. తలకు తీవ్ర గాయం కావడంతో ఆమె రక్తమోడుతూ అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మీ సేవ నిర్వాహకురాలు నాగవాణి వెంటనే సిపిఆర్ చేసి కొంతమేర తేరుకునేలా చేశారు. అదే సమయంలో వైరా వైపు నుంచి కారులో వస్తున్న డీసీహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్ సంఘటనను గమనించి తన కారును ఆపి, స్వయంగా ఆమెను కారులో ఎక్కించుకొని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరగానే దగ్గరుండి ప్రథమ చికిత్స పూర్తి చేసి, అవసరమైన వైద్య సేవలు సమయానికి అందేలా పర్యవేక్షించారు. ఆయన వేగవంతమైన స్పందన వల్ల మాధవి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

**గతంలోనూ పలు ప్రమాదాలపై స్పందన**



రాజశేఖర్ గౌడ్ కేవలం ఈ ఒక ఘటనలోనే కాకుండా, గతంలో కూడా ఈ ఏరియాలో కొన్ని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించారు. కొద్ది నెలల క్రితం ఒక ప్రైవేట్ టీచర్ ఇలానే గాయపడి రోడ్డుపై పడిన సందర్భంలో స్వయంగా కారులో ఆసుపత్రికి తరలించారు. మరో ప్రమాద సంఘటనలో వయోవృద్ధుడికి తీవ్ర గాయాలుతగిలినప్పుడు కూడా తక్షణమే స్పందించి, అవసరమైన వైద్య సహాయం అందించారు. ఈ సంఘటనలు ఆయన తక్షణ, సమర్థ, మరియు మానవతా వైద్య సేవల్లో ముందుంటారని స్పష్టంగా చూపుతున్నాయి.

# ఒక్కటై...కదులుదాం..

**-ఐక్యతకు ప్రతిరూపాలు ఆర్పివి..**

**-ఖమ్మం నగరంలో శరవేగంగా కమిటీల నియామకాలు**

**-కమిటీల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఫ్తీలు..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఒక్కటై కలుదామని, ఒకటిగా ఉందామని, మనమంతా ఏకతాటిపై నడిచినప్పుడే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, ముస్లిం మైనార్టీల ఐక్యతకు ప్రతిరూపాలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిమ్ మైనార్టీ ఆర్గనైజేషనే అని, సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. సోమవారం ఖమ్మం నగరంలోని మోతి మస్జిద్ ప్రాంతంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ నూతన కమిటీని నియమించినట్లు వెల్లడించారు.. ఇప్పటికే సమీప జిల్లాలు అయిన మహబూబాబాద్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జిల్లాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సమీప మండలాలు అన్ని కలుపుకొని 130 కమిటీలను నియమించుకొని ఖమ్మం నగరంలో నిజాంపేట్ మోమినాన్, రెహమత్ నగర్ వికలాంగుల కాలనీ, రోటరీ నగర్, ఎల్బి నగర్, గొల్లగూడ1,2, రాజన్నపేట పాండురంగాపురం1,2, , శ్రీనివాస్ నగర్,1, 2 , సారధి నగర్, వేణుగోపాల్ నగర్, రమణగుట్ట, ఖమ్మం కాల్వ వోడ్డు లోని మోతి నగర్ ప్రాంతంలో నూతన కమిటీల నియామకం జరిగిందని, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 23 కమిటీలను వేయడం జరిగిందని మొత్తం 153 కమిటీల ఏర్పాటు జరిగిందని, ముస్లిం మైనార్టీ పెద్దలు యువత కమిటీల నియామకం పట్ల హర్షం



వ్యక్తం చేస్తూ కార్యక్రమాల నిర్వహణ పట్ల ఉత్సాహం చూపుతున్నారన్నారు. వక్ఫ భూముల పరిరక్షణ కార్యక్రమాల నుండి మొదలుకొని షాదీ ఖానాల ఏర్పాట్లు, ఖబరస్తాన్ స్థల%శీ%, , తదితర సమస్యలపై తమ సంస్థ శాంతి మార్గంలో ఉద్యమిస్తుందని పేర్కొన్నారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో గల సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేద ముస్లిం మైనార్టీలకు అందే విధంగా తమ కార్యచరణ ఉండబోతుందని అందుకు తమ సంస్థ కార్యక్రమాల షెడ్యూల్ ను త్వరలో ప్రకటించబోతున్నట్లు ఆయన వివరించారు.ఖమ్మం కాల్వ ఒడ్డు మోతీ నగర్ నూతన కమిటీ నియామకం..అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులుగా సయ్యద్ మహబూబ్ పాషా, ఖాజా మియా, గౌరవ సలహాదారులుగా మహమ్మద్ ఘనిసాహెబ్, లతీఫ్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఉస్మాన్ అలీ సాహెబ్, సహాయ కార్యదర్శిగా షరీఫ్, ఈసి సభ్యులుగా అబ్దుల్ లతీఫ్ సాహెబ్, ఉమర్, షేక్ లతీఫ్ సాహెబ్, హాసన్, హుస్సేన్, అక్బర్ బాబు, రెహమాన్, అబూబకర్, ఇస్మాయిల్, మల్సుర్, యాకుబ్, ఎండి ఇస్మాయిల్ లు నియమితుల య్యారు..ఈ కార్యక్రమంలో మోమినాన్ గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్, నిజాంపేట గౌరవ సలహాదారులు హబీబ్, అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఖిజరుల్లా, అహ్మద్ పాషా, సారధి నగర్ కార్యదర్శి గౌస్, శ్రీనివాస్ నగర్ అధ్యక్షులు రిటైర్డ్ ఏఎస్ఐ గౌస్, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లాబఖష్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ ఇన్చార్జి జనాబ్ మహమ్మద్ జహంగీర్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు..

# వనంవారికిష్టాపురం హైస్కూల్లో చెట్టుపై పడిన పిడుగు...

**-పిడుగుపాటుకు పాఠశాల ఆవరణంలో విరిగిపడిన చెట్టు**

**- విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం..**

**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని వనంవారి కిష్టాపురంలోని సోమవారం



అకస్మాత్తుగా వర్షం కురవడంతో హైస్కూల్లోని గిన్నెపండు చెట్టుపై భారీ శబ్దంతో పిడుగు పడి నిలువుగా చీలిన చెట్టు. దీంతో ఒక్కసారిగా హైస్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు భయాందోళనతో కేకలు వేశారు. అ సమయంలో హైస్కూల్లో ఉన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు దీంతో గ్రామస్తులందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సూర్య
మంగళవారం 07 అక్టోబర్ 2025

# సామ్రాజ్యవాదాన్ని తిప్పికొడదాం మనువాదాన్ని వ్యతిరేకిద్దాం

-మహిళల హక్కుల కోసంపోరాడుదాం.
-ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి
-విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి
-రైతాంగ పోరాట స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి
-ఓటు ఆయుధంతో మహిళా వ్యతిరేకులను ఓడించాలి
-ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ






వైరా సూర్య ఆర్ సిః
అమెరికా సామ్రాజ్యవాదాన్ని తిప్పికొడదామని, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాదాన్ని వ్యతిరేకిద్దా మని, మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి అన్నారు. సోమవారం వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఐద్వా వైరా డివిజన్ మహాసభను ఐద్వా సీనియర్ నాయకులు మచ్చా మణి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా పతాకాన్ని సీనియర్ నాయకురాలు సామినేని సుగుణమ్మ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరులకు రెండు నిమిషాలు సంతాపం పాటించారు. అనంతరం జరిగిన మహాసభలో బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి మాట్లాడుతూ సామ్రాజ్యవాద కాంక్షతో అమెరికా అధ్యక్షుడు ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం విపరీతంగా వాణిజ్య సుంకాలు విధిస్తున్నాడని విమర్శించారు. దీనివలన భారతదేశ వ్యవసాయ రంగం దివాలా తీస్తుందని రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా విధానాలు పట్ల ప్రధాని మోడీ మౌనం భారతదేశ భవిష్యత్తుకు ప్రమాదం అన్నారు. బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని అనుసరిస్తూ మహిళలను వంటింటికి పరిమితం చేయాలని చూస్తుందని, పోరాడి సాధించుకున్న మహిళా హక్కులను కాలరాస్తుందని అన్నారు. బిజెపి పాలనలో మహిళలపై లైంగిక దాడులు, హత్యలు, వేధింపులు, అనిచివేత పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మనువాదాన్ని మహిళలు అందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని కోరారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట మహిళా యోధురాలు మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేరుగు రమణ, బండి పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతు న్నాయని, ఆర్థిక అసమానతలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు. సరైన ఆహారం లేక మహిళలలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందన్నారు. స్త్రీలకు పూర్తిస్థాయిలో వైద్యం అందటం లేదన్నారు. ప్రభుత్వ ఆధీనంలోనే విద్య, వైద్య రంగాలు ఉండాలన్నారు. అప్పుడే ప్రజలకు మేలైన వైద్యం, విద్య అందుతుందన్నారు. కేరళ రాష్ట్రంలో విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనలోనే ఉండటం వల్ల అక్కడ మహిళలకు మెరుగైన వైద్యం అందుతుంది అన్నారు. మహిళా చట్టాల కోసం పెద్ద ఎత్తున ఐద్వా పోరాటాలు చేసిన ఫలితంగానే మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. మహిళలు హక్కుల పరిరక్షణ కోసం ఐద్వా పోరాటాల్లో పాల్గొనాలని కొలిచారు. ఓటు ఆయుధంతో మహిళా వ్యతిరేకులను ఓడించాలన్నారు. ఈ మహాసభలో తెలంగాణ మహిళా రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత సౌహార్ధ సందేశం ఇచ్చారు. ఈ మహాసభ మహిళలలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ మహాసభలో ఐద్వా జిల్లా నాయకులు శీలం పకీరమ్మ, జొన్నలగడ్డ సునిత, బెల్లం లక్ష్మి, పెండ్యాల సుమతి, తాళ్లపల్లి విజయ, కొండబోయిన ఉమా, తోట కృష్ణవేణి, జక్రపోతుల పుష్పరాజ్యం, దుగ్గిరాల ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 76 మంది భక్తులు అయ్యప్ప దీక్ష మాలాధారణ

## – మండల దీక్ష అన్న ప్రసాద వితరణ (బిక్ష).



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :
పట్టణంలో కొలువై ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు సోమవారం నాడు 76 మంది భక్తులు అయ్యప్ప దీక్ష మాలాధారణ చేసారు . ఈ సందర్భంగా తెల్లవారుజామున గం5.00 నుంచి గణపతి హెూమం అయ్యప్పస్వామి పంచామృత అభిషేకం నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు భక్తులకు మాలాధారణ చేశారు . ఆదివారం ఆలయ ప్రాంగణంలో అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు దీక్షా దారులకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేయిటకు తీర్మానం చేయడమైనది. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బొఃతు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, మాజీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సభ్యులు రావి నాగేశ్వరరావు, మామిళ్ళపల్లి హరిబాబు, దురిశేటి శ్రీనివాస్, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మనేని శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీ శివకుమార్ పాల్గొన్నారు.

# ఐద్వా వైరాడివిజన్ అధ్యక్షకార్యదర్శులుగా

## :- కొండబోయిన ఉమ, గుడిమెట్ల రజిత ఎన్నిక




వైరా సూర్య ఆర్సి ః-
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా కొండబోయిన ఉమా, గుడిమెట్ల రజిత ఎన్నికయ్యారు. సోమవారం వైరా మండలం రెబ్బవరం గ్రామంలో జరిగిన ఐద్వా వైరా డివిజన్ మహాసభలో 24 మంది సభ్యులతో నూతన ఐద్వా వైరా డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. వీరిలో 9 మంది సభ్యులు ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికైనారు. నూతన కమిటీకి కారేపల్లికి చెందిన కొండబోయిన ఉమా అధ్యక్షురాలుగా, వైరాకు చెందిన గుడిమెట్ల రజిత కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, వైరా డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఐద్వా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంతో పని చేయాలి - సండ్ర

## -బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
స్థానిక ఎన్నికల హడావుడి పెనుబ ల్లి మండలంలో మొదలైంది. స్థానిక ఎన్నికలకు ప్రధాన పార్టీలు సిద్ధమయ్యాయి. అభ్యర్థుల ఎంపికలకు కసరత్తు ప్రారంభించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని సప్తపది ఫంక్షన్ హాల్ నందు సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ స్థానిక ఎన్నికలపై నాయకుల కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో స్క్రీనింగ్ కమిటీ సమావేశమై అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. రిజర్వేషన్లు ఎలా ఉన్నా కార్యకర్తలు ఒక్కటిగా నిలబడి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అనేక వాగ్దానాలు వచ్చి ఆ వాగ్దానాల అమలులో వైఫల్యం చెందిందని గ్రామపంచాయతీ వ్యవస్థను కుప్పకూల్చారని విమర్శించారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసే విధంగా కేసీఆర్ పాలన సాగిందని గుర్తు చేశారు. అధికారం లేకపోయినా గతంలో జడ్పిటిసి, ఎంపీపీ గెలిచామని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త చేయాలని గత టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామాల స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్స్ నీ పరిశీలించిన కలెక్టర్ అనుదీఫ్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
తొరలో జరగబోవు స్థానిక ఎన్నికల ప్రక్రియకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం పరిశీలించారు. మండల కేంద్రం లోని తనికెళ్ల సమీపముల గల గ్రేస్ కాలేజీలో జరగబోవు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో ఆయా ప్రాంతంలో వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.

మండలంలోని 15 ఎంపీటీసీ సభ్యులు ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను అధికారులను అడిగి ఎంపీట సీలు జడ్పిటిసి ఓట్ల లెక్కింపు సమయంలో అధికారుల పర్యవేక్షణలో జాగ్రత్తగా ఉండాలని, అధికారు లకు పలు సూచన చేశారు. పరిశీలించిన వారిలో అర్సనా లు కలెక్టర్ పి శ్రీజ జెడ్పీ సీఈవో దీక్ష రైనా పిడి డిఆర్డిఏ ఆర్డిఓ పోలీస్ సిబ్బంది, తాసిల్దార్ నార్పోగు అరుణ ఎంపీడీవో రామ్ రెడ్డి ఉపేంద్రయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ రవికుమార్ పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# అరుదైన నక్షత్ర తాబేలు గుర్తింపు

## – స్వాధీనం చేసుకున్న అటవీ శాఖ అధికారులు.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
అరుదైన నక్షత్ర తాబేలును గుర్తించారు అటవీ శాఖ అధికారులు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో పిట్ల వెంకటేశ్వర్లు అనే రైతు కూలీ పొలంలో మందు పిచికారి చేసే సమయంలో నక్షత్ర తాబేలు కనిపించింది. ఈ తాబేలు అన్ని తాబేలు కంటే భిన్నంగా ఉందని ఆ రైతు తాబేలును తన వెంట తన ఇంటికి తీసుకొచ్చాడు. అనంతరం అతని శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు తాబేలు చూసి అరుదైన తాబేలుగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇండియా, పాకిస్తాన్, శ్రీలంకకు చెందిన అంతరించిపోతున్న జియో ఛలోన్ ఎలిగాన్స్ నక్షత్ర తాబేలు జాతుల్లో ఒకటి గా గుర్తించి పులిగుండాల అటవీ పర్యాటక ప్రాంతానికి తాబేలుని తరలించారు. ఈ అరుదైన తాబేలును చూసేందుకు స్థానిక గ్రామస్తులు తరలి వెళ్లారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఖమ్మం నగరం వినోబా నవోదయ కాలనీవాసులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థలంలో నివాసాలు ఏర్పరచుకున్న పేద ప్రజలకు విద్యుత్, మంచినీటి వసతి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగంకు రాస్తూ ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ అన్నారు.మధిర మండలానికి చెందిన ఊటుకూరు రూతమ్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఎకరం భూమికి పట్టా పాస్ పుస్తకం జారీ చేసి రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ మది. రకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలి పారు.వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎం. రాధ తమకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని బేస్మెంట్ వరకు నిర్మించుకున్నామని గ్రామంలో ఉన్న మిగతా లబ్ధిదారులకు డబ్బులు వచ్చాయని, 2 నెలలు గడిచిన తనకు బిల్లు డబ్బులు రాలేదని ఇందిరమ్మ మొదటి బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి ఎన్టీఆర్ కాలువ మధ్యలో సంచార జాతులకు చెందిన వారు సొంత స్థలాల్లో డేరాలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి అవసరమైన డ్రైనేజీ, విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పంచాయతీ రాజ్ ఏఈకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సత్తుపల్లి మండలానికి చెందిన నాగమణి తనకు ఒంటరి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 8 లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అక్టోబర్ 8 లోపు స్థానిక సంస్థల (ఎంపీటీసీ, జెడ్పిటిసి ) బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 4 రోజుల లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేయాలని, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన సింబల్ బ్లాక్స్, పింక్, వైట్ పేపర్ మొదలైనవి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల వారు జెడ్పి సీఈఓ వద్ద 5000 రూపాయల డిడి చెల్లించి టెండర్ ఫారం తీసుకోవాలని, ఆసక్తి గలవారు 50 వేల రూపాయల డిడితో కలిపి టెండర్ ఫారం అక్టోబర్ 8 లోపు సమర్పించాలని, అక్టోబర్ 8 సాయంత్రం 4.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో టెండర్ ఓపెన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక లభ్యత.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-కూపన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా**

**-మధిర నియోజకవర్గ పరిధిలో ఇసుక లభ్యతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక అవసరమైన స్థాయిలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ లో సోమవారం మధిర నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో ఇసుక లభ్యతపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరాకు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల నుండి ఇసుక లభ్యత సమస్యకు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ప్రతి మండల స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మేర ఇసుక అందుబాటులో పెట్టాలని, అదే సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవసరమైన మేర ఇసుకను సంబంధిత మండల ఇంజనీరు సిఫార్సు మేరకు తహసిల్దార్ కూపన్ జారీ చేసి ఇసుక సరఫరా చేయాలని అన్నారు. ఇసుక సరఫరాలో మండల స్థాయిలో ఉన్న సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి పరిష్కరించాలని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో స్థానిక అవసరాల మేరకు అవసరమైన ఇసుకను డంప్ చేయాలని అన్నారు. ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇసుక డంప్ నుంచి అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, తహసిల్దార్ లు, ఎంపీడీఓ లు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య**

**-చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**

**-జిల్లా లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని తన చాంబర్ నందు జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల పై సోమవారం టిజిఇడబ్ల్యుఐడిసి సిఇ షఫీమియా తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. భవనాల నిర్మాణ పురోగతి పనుల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా స్కూల్ సముదాయానికి చేరుకునే అప్రోచ్ రోడ్ల పనులు, తాగునీటి వసతి, పార్కింగ్, విద్యుదీకరణ, సబ్ స్టేషన్ ఏర్పాటు, టాయిలెట్లు, క్రీడా ప్రాంగణం, పైపులైన్, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, అంతర్గత రోడ్లు, వసతి గృహాలు, 3000 మంది విద్యార్థులు, స్టాఫ్ కు సరిపడ వసతుల కల్పనకు నాణ్యతతో యుద్ధప్రతిపాదన పనులు కొనసాగిస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిం చాల న్నారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దబడతారని తెలిపారు. పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో ప్రయోజనం చేకూర్చే వరప్రదా యినిగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిలుస్తాయిని అన్నారు.ఈ సమీక్ష లో పీఆర్ ఎస్ఇ జి. వెంకటరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశనికి హాజరైన డాక్టర్ మట్టా





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన గుంజా అప్పారావు ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరైయారు. ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి ,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల లకు ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వ రావు, కల్లూరు ఎయంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వర రావు, కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, బుక్కా కృష్ణవేణి, స్థానిక నాయకులు దొంతు మాధవరావు, కావిటి శ్రీను, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి సూచన



**-స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం,-నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన లేళ్ల వెంకటరెడ్డి**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. మండలంలోని పది ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఆసక్తిగల ఆశావాహుల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, సొసైటీ డైరెక్టర్ కల్యాణపు నరేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్, వేల్పుల నరసింహారావు, నవీన్ రాథోడ్, హలవత్ రఘు, లచ్చు నాయక్, రామిశెట్టి నాగేశ్వరావు, ఆర్కె నాయుడు, మెంతుల కృష్ణ, వందనపు సత్యనారాయణ, జగన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడాకారులను అభినందించిన కొయ్యల అచ్యుతరావు.



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -**
దసరా వేడుకలు సందర్భంగా మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామ యూత్ ఆధ్వర్యం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పశ్చిమగోదావరి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ వాలీబాల్ పోటీలలో మూడవ స్థానంలో గెలుపొందిన పార్కల గండి గ్రామపంచాయతీ క్రీడాకారులను మండల కాంగ్రెస్ నాయకులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ సర్పంచ్ కొరసా సాగర్ లు అభినందించారు. ఈ సందర్భంగా కొయ్యల అచ్యుతరావు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఈ క్రమంలోనే క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలుపు ఓటములను సమానంగా చూడాలన్నారు. ఈ దిశలోనే చిన్ననాటి నుండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని పట్టుదల ఉంటే ఎటువంటి రంగంలోనైనా విజయం సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మీరు ఇచ్చే రక్తం పిల్లల ప్రాణాలు కాపాడుతుంది

**- శ్రీ జయవిలాసిని దెవలపర్స్ & కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా" కుంచెపు రాంబాబు**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం : శ్రీ జయవిలాసిని దెవలపర్స్ & కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా" కుంచెపు రాంబాబు 43వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బైపాస్ రోడ్డ శ్రీ జయవిలాసిని దెవలర్స్ ఆఫీస్ లో తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు తలసేమియా ఒక వంశపారంపర్య రక్త రుగ్మత , దీనికి కారణం హీమోగ్లోబిన్



ఉత్పత్తిని ప్రభావితం చేసే జన్యు లోపాలు (తప్పు జన్యువులు) . తల్లిదండ్రులకు ఉండే ఈ జన్యువుల ద్వారా పిల్లలకు సంక్రమించి , శరీరం తగినంత హిమోగ్లోబిన్ను ఉత్పత్తి చేయలేకపోవడం . ఎర్ర రక్త కణాలు దెబ్బతింటాయి , ఫలితంగా రక్తహీనత వస్తుంది . తలసేమియా మేజర్ ఉన్నవారికి - క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం ఎందుకంటే వారి శరీరం చాలా తక్కువ మొత్తంలో హిమోగ్లోబిన్ను ఉత్పత్తి చేస్తుంది . క్రమం తప్పకుండా రక్తమార్పిడి చేయించుకునే వ్యక్తులు ఐరన్ ఓవర్లోడ్ అని పిలువబడే సమస్యకు గురయ్యే ప్రమాదం ఉందని కావున మీరు ఇచ్చే రక్తం పిల్లల ప్రాణాలు కాపాడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఖాజా భాయ్ , భాగం శీను , దోబ్బల సురేష్ , టీవీ రాజు , జహీర్ భాయ్ , చెన్ను కొండయ్య , ఆకుమయ్య , ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు .

# జడ్పీటీసీ-ఎమ్ పి టి సి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన శెట్టి:-

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో రఘునాథ పాలెం మండల కన్వీనర్ వా%శీ%కుడోతు దీపానాయక్ గారి అధ్యక్షతన ఈరోజు జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మూడు గ్రామాల నుంచి పువ్వాడ నగర్, శివాయిగూడెం, మంచుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ఇంఛార్జి కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు మనమంతా ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ మూడు గ్రామాల్లో ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ..శివాయిగూడెం గ్రామ ఇంఛార్జి సయ్యద్ అల్సాద్ , పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ఇంఛార్జి కమతం రామకృష్ణ మరియు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు..అదే విధంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నుంచి బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ మరియు వారితో పాటు ఒక 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో శెట్టి రంగారావు , దీప్లా నాయక్ ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు.మంత్రి తుమ్మల గారి అభివృద్ధిని చూసి ఆకర్షితులయ్యి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ గ, షేక్ సిద్దిక్ , రాయల మోహనరావు, రాయల శ్రీనివాసరావు ,జక్కం స్వాతి,జ్యోతి, లీల, గార్లపాటి ముత్తయ్య,గుగులోత్ బాలాజీ, బాబులాల్, బానొత్ దశరథ్ మరియు వాంకుడోత్ బాషా తది తరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యశాలలోనే సురక్షిత కాన్పులు...

**-వైద్యాధికారి ప్రియాంక...**
**- ఒకేరోజు రెండు సాధారణ కాన్పులు ..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



ప్రభుత్వ వైద్యశాలలోనే మహిళ లకు సురక్షితమైన కాన్పులు జరుగుతాయని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక అన్నారు. సోమవారం పీహెచ్సీలో వైద్యాధికారి ఆధ్వర్యంలో రెండు సాధారణ కానుపులు జరిగాయి. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గుంపెన పంచాయతీ హెచ్ కాలనీ, భీమునిగూడెం పంచాయతీ కొండాయిగూడెం గ్రామలలో ఇద్దరు గర్భిణీ మహిళలకు సాధారణ కానుపులు చేయడం జరిగిందని, తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలతో అనుభవం కలిగిన వైద్య సిబ్బంది ఉన్నారని, ప్రేవేట్ వైద్యశాల కు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సత్యవతి, పబ్లిక్ హెల్త్ నర్సు ఎస్తర్ రాణి, ఆయా లక్ష్మీ, ఉన్నారు.

# 46 డివిజన్ ట్రంక్ రోడ్ లో శ్రీరామ సెల్ పాయింట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీమతి కన్నం వైష్ణవి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





స్థానిక 46 డివిజన్ ట్రంక్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ సెల్ పాయింట్ ని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరికొత్త మోడల్స్ లో సరసమైన ధరల్లో మొబైల్స్ ని వినియోగదారులకు అందించాలని సూచించారు. యజమాని కిషన్ వ్యాపారంలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రజ్జి , నాయకులు దాచేపల్లి మల్లయ్య, ఎండి మస్తాన్, సెల్వం జ్ఞానేశ్వర్, కర్రె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్నలకు నామ ఘన నివాళులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదవ వర్ధంతి సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్య - వరలక్ష్మి స్మృతివనంను సోమవారం నాడు నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మానాన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు నెహ్రూనగర్ లో స్వగృహం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సాగర్ జలాల్లో పిండప్రదానం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో స్మృతివనం లో తన తల్లిదండ్రుల చిత్రపటాలను వీక్షించారు. తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల స్ఫూర్తి మార్గదర్శకమని నామ పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి, విలువలతో జీవించారని గుర్తుచేశారు. అమ్మ త్యాగం, దాతృత్వం కుటుంబానికి ఆదర్శమని చెప్పారు. నామ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనందరికి తెలిసిందే.ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని నామ ముత్తయ్య-వరలక్ష్మి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఈ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దు

## – బి ఆర్ ఎస్ శ్రేణుల సమావేశంలో సండ్ర వెంకట వీరయ్య.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఎన్నికలు జరగడం ఖాయమని, కొంచెం సమయం పట్టొచ్చని, పక్కాగా ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దని నాయకులు , కార్యకర్తలకు సూచించారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక ఎన్నికలపై సన్నహక సమావేశంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హజరై మాట్లాడుతూ ఎస్.సి,ఎస్.టి రిజర్వేషన్ లు మారవన్నారు.13 ఎంపీటీసీలు, 21 గ్రామ పంచాయతీలు మన మండలంలో ఉన్నాయని ఈ ఎన్నికను తేలికగా తీసుకోవద్దన్నారు. అధికారంలో లేకపోయినా ప్రభుత్వ అసమర్థతను ఉపయోగించి గెలవచ్చని నాయకులు,కార్యకర్తలలో ధైర్యాన్ని నింపారు.సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటే పోలీస్ స్టేషన్ లకు పిలుస్తున్నారని ఎవ్వరూ అధైర్య పడవద్దని అందరికి అండగా పార్టీ ఉంటుందని,మేమంతా మీ వెనుక ఉన్నామనే భరోసాని కల్పించారు. గతంలో లేని బిన్నమైన సంప్రదాయాన్ని స్టార్ట్ చేసారని అధికార పార్టీ నాయకుల పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని,ప్రజలకిచ్చిన హామీలలో అటకెక్కాయన్నారు. మనం అధికారం లో ఉన్నప్పుడు రెగ్యులర్ గా కల్యాణలక్ష్మి అందించ్చామని,వాళ్ళు తులం బంగారం అన్నారని,అదెక్కడికి పోయిందో తెలియదన్నారు. సత్తుపల్లి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, దాన్ని ప్రారంభించకుండా పాత భవనంలో వైద్య సేవలు అందించటం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వంలో దసరా కి బతకమ్మ చీరలు,క్రిస్మస్ కి గిఫ్ట్ లు ఇచ్చామని, నేడు ఆ ఊసే లేదని ఎద్దేవా చేశారు. పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు లేవని, పారిశుధ్యం పడకేసిందని, విష జ్వరాలు పల్లెల్లో ప్రభలుతున్నా పట్టింపు లేదన్నారు. ప్రజలు రైతుల్లో ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను మనం ఓటుగా మలచుకోవాలని సూచించారు. పెన్షన్ లు పెంచుతమన్నారని, వృద్ధులు,వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచలేదన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్ కి ప్రతిపక్ష నాయకులు రావొద్దని,సీసీలో రికార్డు అవుతుంది అంటున్నారని పోలీసుల తీరుపై మండిపడ్డారు.స్టేషన్ లో సీసీ టీవీ ఫుటేజ్ కాంగ్రెస్ నాయకుల దగ్గర ఉందా అని ప్రశ్నించారు. ఆంధ్రా నుండి విచ్చలవిడిగా ఇసుక వస్తుందని, దాన్ని పట్టించుకొనే నాధుడే లేడని,ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ప్రజలకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు ఇచ్చి వాళ్లను ఎలా మభ్యపెట్టారో వివరించాలని పిలుపునిచ్చారు. వరంగల్,కామారెడ్డి డిక్లరేషన్ లను ఎండగట్టాలన్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకుని ముందుకు పోవాలని,ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందామని ప్రతి ఒక్కరిని గెలిపించుకునే బాధ్యత మీపై ఉందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సత్తుపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాలే...ప్రధాన పార్టీల లక్ష్యం

## -స్థానిక సమరానికి ప్రధాన పార్టీలు “సై”...

## -మొదలైన స్థానిక అభ్యర్థుల వేట...,-గెలుపుపై ప్రధాన పార్టీల ధీమా

## -ఆచితూచి అడుగులేస్తున్న పార్టీలు, -కోర్టు తీర్పుపై ఉత్కంఠ..

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం లో 33 పంచాయితీలకు సర్పంచులు,15 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి ఎన్నికకు అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీల వేట మొదలైంది. ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో స్థానికల ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు సై అంటున్నాయి. ఇప్పటికే గ్రామాలలో స్థానికల ఎన్నికల వేడి రాసుకుంది. ఏ నాలుగురు ఒక చోట కలిస్తే ఎన్నికల చర్చే వినిపిస్తుంది. రాజకీయ నాయకులు అభ్యర్థుల బలాభలాలను బేరిజు వేసుకుంటున్నారు. ఎన్నికలు ఏవైనా ప్రధాన పార్టీలలో బలమైన అభ్యర్థిత్వం పాటు ఆర్థిక బలం కూడా తొడవ్వాలన్నది జగమెరిగిన సత్యం. స్థానిక ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి, పార్టీ బలాలు, అభ్యర్థిల మంచి, చెడులు కూడా గెలుపుకి దోహద పడతాయి. కొంత ఆలస్యంగా జరుగుతున్న ఈ స్థానిక ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ ప్రక్రియతో అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాములా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పక్షం రెండు సంవత్సరాల పరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఇచ్చిన హామీల అమలు, అధికార పక్షం వంటి అంశాలపై ప్రజల్లోకి తీసుకెళ్లి అవే గెలిపిస్తాయని ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. స్థానిక సమస్యలు, స్థానికంగా బలమైన నాయకత్వం తమను గెలిపిస్తాయన్న ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ధీమాతో ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకుంది. బిజెపి, వామ పక్ష పార్టీలు బరిలో నిలిచి తమ సత్తా ను నిరూపించు కొనున్నాయి. అయితే ప్రజలు ముఖ్యంగా ప్రధాన పార్టీలు ఈనెల ఎనిమిదో తారీఖున కోర్టు తీర్పు కోసం ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నాయి. కోర్టు తీర్పు, రిజర్వేషన్ల మార్పు అనే అంశాలపై ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పెనుబల్లి మండలంలో ఎంపీపీ పదవి ఎస్టికి కేటాయించడంతో ఎంపీపీ అభ్యర్థి ఎంపిక ప్రధాన పార్టీలకు కీలకం కానుంది. కొండ్రుపాడు, ఏరుగట్ల ఈ రెండు ఎంపీటీసీ స్థానాలను ఎస్టీలకు కేటాయించారు. కారాయిగూడెం, పెనుబల్లి ఎంపీటీసీ స్థానాలను జనరల్ కేటాయించారు. స్థానిక అభ్యర్థులు ఎంపీపీ పదవికి పోటీలో ఉంటారా... స్థానికేతర అభ్యర్థులను రంగంలోకి దించుతారా... అన్న చర్చ మొదలైంది. పెనుబల్లి మండలం ఎంపీపీ పదవికి ఎస్టి కి కేటాయించడంతో విద్యా అర్హత, అంగ బలం, అర్థ బలం, రాజకీయ ప్రస్థానం, పాలనధక్షత వంటి అంశాలపై అభ్యర్థి ఎంపిక కీలకంగా మారింది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు రాజకీయ చదరంగ వ్యూహాలు, ఎత్తులకు పై ఎత్తులను తెలియాలంటే మరికొన్ని రోజుల వేచి చూడాల్సిందే...ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో అన్ని రకాలుగా సిద్ధంగా వున్నారు.

# విద్యతోనే వికాసం

## - కష్టంగా కాకుండా ఇష్టంగా చదవండి

## -దొరలు సైతం దోచుకోలేని సంపద విద్య మాత్రమే:-గాదె సమ్మయ్య



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
విద్య అనే సంపదను దొరలు దోచుకోలేరు,దొంగలు దొంగలించలేరు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు వచ్చి దాన్ని పంచుకోరు.సమాజంలో విలువ పెరగాలంటే అది విద్య తోనే సాధ్యమని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ ప్రోగ్రాంలో ఫార్మసీ డిపార్ట్మెంట్ సంబంధించిన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య,ఖమ్మం కాలేజీ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ పోట్ల ఏసయ్య చౌదరి,ప్రవాస భారతీయుడు యన్నం శ్రీనివాసరెడ్డిలు అతిథులుగా పాల్గొని విద్యార్థి దశలో తాము ఎదుర్కొన్న సమస్యలను,సవాళ్ళను విద్యార్థులకు తెలియజేశారు.కనీస సౌకర్యాలు లేని సమయంలో కూడా కష్టంగా కాకుండా ఇష్టంగా చదవడం వలనే ఈరోజు ఉన్నత స్థానానికి ఎదగలిగామని విద్యార్థులకు వివరించారు. నేటితరం విద్యార్థులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ నామ ఆశీర్వాదాలు, పరామర్శలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. అలాగే కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఖమ్మం పట్టణం, టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ టీచర్ నాగబత్తిన భాస్కర్ కుమారుడు వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా సోమవారం వీడియోస్ కాలనీలోని వారి కుమారుడు స్వగృహం కు వెళ్లి రామారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుమారులు గొడవర్తి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తర్వాత ప్రముఖ ఛాతి వైద్యనిపుణులు డాక్టర్ కిషోర్ బాబు తండ్రి సాతంబేడు ముని రామయ్య ఇటీవల మృతి చెందగా నెహ్రూనగర్ లోని వారి స్వగృహానికి నామ వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కిషోర్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమాల్లో నామతో పాటు కనకమేడల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, చావా రాము, చిగురు ప్రభాకర్, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదాన్ని తిప్పికొడదాం మనువాదాన్ని వ్యతిరేకిద్దాం.

-మహిళల హక్కుల కోసంపోరాడుదాం.

-ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి

-విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి

-రైతాంగ పోరాట స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

-ఓటు ఆయుధంతో మహిళా వ్యతిరేకులను ఓడించాలి

-ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ





వైరా సూర్య ఆర్ సిః

అమెరికా సామ్రాజ్యవాదాన్ని తిప్పికొడదామని, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాదాన్ని వ్యతిరేకిద్దామని, మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి అన్నారు. సోమవారం వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఐద్వా వైరా డివిజన్ మహాసభను ఐద్వా సీనియర్ నాయకులు మచ్చా మణి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా పతాకాన్ని సీనియర్ నాయకురాలు సామినేని సుగుణమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అమరవీరులకు రెండు నిమిషాలు సంతాపం పాటించారు. అనంతరం జరిగిన మహాసభలో బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి మాట్లాడుతూ సామ్రాజ్యవాద కాంక్షతో అమెరికా అధ్యక్షుడు ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం విపరీతంగా వాణిజ్య సుంకాలు విధిస్తున్నాడని విమర్శించారు. దీనివలన భారతదేశ వ్యవసాయ రంగం దివాలా తీస్తుందని రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా విధానాలు పట్ల ప్రధాని మోడీ మౌనం భారతదేశ భవిష్యత్తుకు ప్రమాదం అన్నారు. బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని అనుసరిస్తూ మహిళలను వంటింటికి పరిమితం చేయాలని చూస్తుందని, పోరాడి సాధించుకున్న మహిళా హక్కులను కాలరాస్తుందని అన్నారు. బిజెపి పాలనలో మహిళలపై లైంగిక దాడులు, హత్యలు, వేధింపులు, అనిచివేత పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మనువాదాన్ని మహిళలు అందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని కోరారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట మహిళా యోధురాలు మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేరుగు రమణ, బండి పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఆర్థిక అసమానతలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు. సరైన ఆహారం లేక మహిళలలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందన్నారు. స్త్రీలకు పూర్తిస్థాయిలో వైద్యం అందటం లేదన్నారు. ప్రభుత్వ ఆధీనంలోనే విద్య, వైద్య రంగాలు ఉండాలన్నారు.

అప్పుడే ప్రజలకు మేలైన వైద్యం, విద్య అందుతుందన్నారు. కేరళ రాష్ట్రంలో విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనలోనే ఉండటం వల్ల అక్కడ మహిళలకు మెరుగైన వైద్యం అందుతుంది అన్నారు. మహిళా చట్టాల కోసం పెద్ద ఎత్తున ఐద్వా పోరాటాలు చేసిన ఫలితంగానే మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. మహిళలు హక్కుల పరిరక్షణ కోసం ఐద్వా పోరాటాల్లో పాల్గొనాలని కొలిచారు. ఓటు ఆయుధంతో మహిళా వ్యతిరేకులను ఓడించాలన్నారు. ఈ మహాసభలో తెలంగాణ మహిళా రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత సౌహార్థ సందేశం ఇచ్చారు. ఈ మహాసభ మహిళలలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ మహాసభలో ఐద్వా జిల్లా నాయకులు శీలం పకీరమ్మ, జొన్నలగడ్డ సునిత, బెల్లం లక్ష్మి, పెండ్యాల సుమతి, తాళ్లపల్లి విజయ, కొండబోయిన ఉమా, తోట కృష్ణవేణి, జర్రిపోతుల పుష్పరాజ్యం, దుగ్గిరాల ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అమృత మంజరి - అంకురం 2 “తన ప్రేమగల చేతుల నైపుణ్యం” పుస్తక ఆవిష్కరణ





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



అఖిల ప్రపంచ స్తుతి ధ్యాన నిలయం మనుజ్యోతి ఆశ్రమ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ శ్రీలహరికృష్ణ దివ్య సముఖమున ఒకే దేవుడు , ఒకే దేశము ! అనే చైతన్యం తో రూపొందించిన అమృత మంజరి – అంకురం 2 “తన ప్రేమగల చేతుల నైపుణ్యం” పుస్తకమును సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ దమ్మల పాటి సుధాకర రావు , అచలగురు గీతా మందిర్ ఖమ్మం జిల్లా ప్రసిడెంట్ అచలానంద అహ్మద్ అబ్బాస్ , ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు స్టేట్ సెక్రటరీ శ్రీ లతీఫ్ షేక్ , రిటైర్డ్ అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్శ్రీ నిత్య నిర్మలానంద డా”శ్రీ సెలువోజు చంద్రమౌళి రాజయోగి , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ట్రాఫిక్ పోలీస్ ఖమ్మం బెల్లం సత్యనారాయణ , సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా కన్వీనియర్ ఆలస్యం నరసింహారావు మరియు ఇతర సాహితీ వేత్తలు పాల్గొని ఆవిష్కరించడం జరిగింది . రాయప్రోలు సుబ్రమణ్య శర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశం జాతి , కుల , మత, వర్ణ అనే విభేదాలు లేకుండా మానవ మనగడ (అందరూ) అంతా ఏకమై సృష్టిని కాకుండా సృష్టికర్తను పూజించాలి . మతము మార్చు కొనుట కాదు , మనస్సు మార్చుకొనుటయే ముఖ్యము అని అన్నారు . ఈ కార్యక్రమంలో మనుజ్యోతి ఆశ్రమ ఖమ్మం భక్త బృందం అయినటువంటి ఏం. శ్రీనివాస్ , ఎం నాగేశ్వరావు , జి రామకృష్ణ , కే శ్రీనివాస్ , కే అర్జున్ , కే హర్షిత్ , పి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణవరపు శ్రీనివాస్ కు అదనపు బాధ్యతలు అప్పగించిన ఆర్ కృష్ణయ్య

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



సత్తుపల్లి కీ చెందిన నారాయణవరపు శ్రీనివాస్ ప్రస్తుతం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు సోమవారం నాడు హైదరాబాదులోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య శ్రీనివాస్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఇంచార్జి గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు త్వరితిగతి న భద్రద్రి కొత్తగూడెం జిల్లా కు సంబందించిన అన్ని నియోజకవర్గలలో కమిటీ లను పూర్తి చేయాలని సూచించారు ఇటీవలనే ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట 42 శాతం బీసీ ల రిజర్వేషన్ల కోసం శ్రీనివాస్ చేసిన ఆమరణ నిరాహార దీక్షను అదేవిధంగా ప్రజా సమస్యల మీద నిరంతరం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చేస్తున్న ప్రజా పోరాటాలను అభినందిస్తూ శ్రీనివాసును ఆర్ కృష్ణయ్య శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, సోషల్ మీడియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరీదు ప్రసాద్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాజేందర్, అనంతయ్య రేగా రమేష్ ,రాజు కోటి, తో పాటుగా ఖమ్మం జిల్లా నుంచి కర్రీ కమలాకర్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గవాయి పై చెప్పు విసిరి న న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి లింగాల

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై చెప్పు విసరడానికి ప్రయత్నించిన న్యాయవాదిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అతని న్యాయవాద సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ డిమాండ్ చేశారు ఖమ్మంలోని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో లింగాల రవికుమార్ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ ని అవమానించడం క్షమించరాని నేరమని ఇలాంటి వ్యక్తి దేశద్రోహితో సమానమని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు ఈ విషయంపై అన్ని కోర్టులలో న్యాయవాదులు బార్ అసోసియేషన్లు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లింగాల రవికుమార్ కోరారు

# రాణి దుర్గావతి జీవితం స్త్రీలు అందరికీ ఆదర్శనీయం

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



మొగల్ సామ్రాజని ఎదిరించి అక్బర్ ను రెండుసార్లు ఓడించిన వీరా వనిత రాణి దుర్గావతి . తన ప్రాణాలను సైతం ఈ దేశం కోసం అర్పించిన దీశాలి . ఆమె జీవితం స్త్రీలు అందరికీ ఆదర్శనీయం . ఆమె యొక్క 501వ జయంతి సందర్భంగా కాయం రామకృష్ణ మెమోరియల్ టెస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు . చరిత్ర అంటే రాజులు , రాజ్యాలే గుర్తుకొస్తాయి . భర్త చనిపోతే రాజ్యాన్ని సరైన మార్గంలో పెట్టి ఎన్నో యుద్ధ పోరాటాలు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా గొప్ప యోధురాలు రాణి దుర్గావతి . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ దొడ్డ అరుణ , లీగల్ అడ్వైజర్ దొడ్డ భవాని , వజ్జ సునీత , కల్తీ భవాని , ఈసం విజయ , పొడుగు జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**-జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్న్యూస్)-స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు సోమవారం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ముఖ్యంగా నాయకులు ,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను దగా చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన రెండు సంవత్సరాల్లోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేసిన కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఇంటికి చేరవేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, మాజీ ఎంపిపి కొండ్రు మంజు భార్గవి, కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య,మండలాధ్యక్షుడు పాయం నరసింహారావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల నాయకులు కిషోర్ బాబు, పొదిల రాము, నరసింహారావు, మాజీ సర్పంచ్ శంకర్ బాబు, వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆదాం, సోషల్ మీడియా సందీప్,నరేష్,అంబోజు నవీన్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇల్లందులో జరిగే ప్రదర్శన ను జయప్రదం చేయండి




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గాజా పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్నా జాతి హననానికి వ్యతిరేకంగా నేడు ఇల్లందు పట్టణం లో జరిగే పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ యువత ను కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో మాట్లాడారు. పాలస్తీనా దేశం తమ ప్రజల స్వతంత్రంగా ఏర్పాటు చేసుకున్నా పాలకులను, ఇజ్రాయిల్, అమెరికా హమాస్ ను ఉగ్రవాద సంస్థగా అభివర్ణిస్తున్నాయనీ, పాలస్తీనా ప్రజల సార్వభౌమత్వాని కాలరాస్తు హమస్‌ను అంతం చేసి, శాంతి స్వరాజ్యాన్ని స్థాపించాడం కోసమే ఈ యుద్ధం అని ఇజ్రాయిల్ తిర్మానిస్తుందనీ, పాలస్తీనా అథారిటీ, మాస్ లాంటి ఉగ్రవాద సంస్థ ప్రమేయం లేని శాంతియుత పరిపాలాన ను అందిస్తామన్న ఇజ్రాయిల్ చర్యలను అని దేశాలు తప్పు పడుతున్నాయన్నారు. భద్రత మండలి లో అమెరికా తీరును, నేతన్యాహు నిర్ణయాన్ని సభ్యదేశాలు వ్యతిరేకిస్తున్నాయనీ, అయినా ఇజ్రాయిల్, అమెరికా అండతో దాడులు కొనసాగిస్తుందనీ, ఇప్పటికైనా గాజా ప్రజలపై దాడులు ఆపి వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గాజా ను విడిచిపెట్టి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కొడెం. రవి, తోటకూరి. సతీష్, సమ్మయ్య, జార్జి, రామ, గవాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో మునిగి విద్యార్థిని మృతి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని చుక్కల బోడు పంచాయతీ జెత్యతండా గ్రామంలో చెరువులో మునిగి ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. జెత్యతండాకు చెందిన లకావత్ మంగీలాల్, జ్యోతి (ఆశాకార్యకర్త) కూతురు లకావత్ వర్షిత (14) తన తోటి స్నేహితులతో కలిసి గ్రామం సమీపంలోని తెల్లవాగు చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వార్షిత జారీ చెరువు నీటిలో మునిగి పోయింది. వెంట వచ్చిన స్నేహితులు గ్రామస్తులకు సమాచారం ఇచ్చే లోపే మృతి చెందింది. వర్షిత బూర్గంపాడు గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుంది. దసరా సెలవులు ఐ పోయి పాఠశాలలు ప్రారంభం అయ్యాక మంగళవారం వెళ్లేందుకు సిద్ధమవ్వడంతో సోమవారం సరదాగా స్నేహితులతో వెళ్లి నీటిలో మునిగి మృతి చెందడంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాదం నెలకొంది. తండ్రి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండగా, తల్లి స్థానికంగా ఆశా కార్యకర్తగా పనిచేస్తుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజాపంథా అభ్యర్థుల్ని గెలిపించండి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజాపంథా అభ్యర్థులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణక్క పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తమ పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సత్యం, బోస్, బిచ్చన్న, ఎంకన్న, ఈసం శంకర్, చంద్రన్న, తెల్లం రాజు, జగన్, మంగయ్య, గణేష్, కుమార్, రియాజ్, సింగన్న, పాపన్న తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీకి సిద్ధం... సిపిఎం...



చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పోటీల్లో నిలిచేందుకు సిపిఎం సిద్ధమైందని, మండలంలో జడ్పిటిసి స్థానంతో పాటు పార్టీకి బలం ఉన్న అన్ని ఎంపీటీసీ స్థానాల్లో తమ అభ్యర్థులను నిలుపుతామని సిపిఎం మండల కన్వీనర్ పెద్దిన్ని వేణు స్పష్టం చేశారు.స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో రామడుగు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వేణు మాట్లాడుతూ మండలంలో అనేక ప్రజా సమస్యలపై ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. మండలంలో చంద్రుగొండ, గుర్రం గూడెం గ్రామపంచాయతీలతో పాటు ఎంపీటీసీ లను దక్కించుకునేందుకు అధికార ప్రతిపక్ష పార్టీ గట్టి పోటీ సిపిఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఐలూరి రామ్ రెడ్డి, గాలి రామారావు, రాయి రాజా, మిర్యాల మోహన్ రావు ,భద్రరావు ,గుర్రై గూడెం మాజీ సర్పంచ్ కాకా సీత తదితరులు పాల్గొన్నారు.

# పుల్లన్న అకాల మరణం బాధాకరం



గుండాల,సూర్య (మేజర్న్యూస్)- తెలుగుదేశం పార్టీ గుండాల మండల సీనియర్ నాయకులు వాగబోయిన పుల్లన్న అకాల మరణం బాధాకరమని వారి లోటు పూడ్చలేనిదని టిడిపి పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ వట్టం నారాయణ దొర అన్నారు. సోమవారం మండలంలోని భీమునిపల్లి లో పుల్లన్న పార్థివదేహం పై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కృషిచేసి పార్టీ ఎదుగుదలలో కీలక పాత్ర పుల్లన్న పోషించారని వారి సేవలు మరువలేనివన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు తోలం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, ఇల్లందుల నరసింహులు, మొల్కం మధు, మొల్కం రామకృష్ణ, పొంబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి ప్రాంతాలను జనరల్ రిజర్వ్డ్ చేయటం రాజ్యాంగానికి వ్యతిరేకం



**-ఐదవ షెడ్యూల్ ప్రకారంఎస్.టి రిజర్వ్డ్ చేయాలి.**

**-స్థానిక ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి**

గుండాల, సూర్య (మేజర్న్యూస్)- సిపిఐ (ఎం,ఎల్) న్యూడెమోక్రసీ గుండాల ముఖ్యుల సమావేశం ఈరోజు సోమవారం గుండాల మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడాతూ స్థానిక సంస్థల ఎన్నికలు -2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తూ జడ్పిటిసి స్థానాలను రిజర్వ్ చేస్తూ విడుదల చేసిన ప్రకటనలో ఆదివాసి ప్రజానీకం అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆదివాసిలకు రిజర్వ్ చేయకుండా జనరల్ కేటాయించడం భారత రాజ్యాంగానికి, ఐదవ షెడ్యూల్‌కు వ్యతిరేకమన్నారు. భారత ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవి ఖనిజ సంపాదనను దోచి పెట్టేందుకు దేశంలో ఆదివాసిల హననం ఒకపక్క కొనసాగిస్తుంటే ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను కాలరాస్తు ఐదవ షెడ్యూలును తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉండి ఎస్టీ రిజర్వ్డ్ అయి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాంతాల్లోని జడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యం కొరకు ఎస్టీ రిజర్వ్డ్ చేయకుండా జనరల్ చేశారని, రాజకీయ ఆధిపత్యం కొరకు ఇలా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకం అని అన్నారు. జిల్లాలోని గుండాల, ఆళపల్లి, ఇల్లందు, టేకులపల్లి, భద్రాచలం, చర్ల , దుమ్ముగూడెంజడ్పిటిసి స్థానాలను ఎస్టియేతరగా రిజర్వడ్ చేయడమనేది ఈ ప్రాంత ఆదివాసీల హక్కులను కాలరాయడమేనని, ఈ ప్రాంత ఖనిజ సంపదను అతి సులువుగా దోచుకునేందుకు చేసిన కుట్ర అని అన్నారు. తక్షణమే రాజ్యాంగం, ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసి ప్రాంతాల్లోని స్థానిక సంస్థల స్థానాలను ఆదివాసీలకే రిజర్వడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరెం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, ఈసం కృష్ణన్న, మంగన్న, ఎర్రయ్య, ఉపేందర్, శ్రీను, సూర్యనారాయణ, అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ఎంపిటీసీ, సర్పంచ్ ఎన్నికల అభ్యర్ధుల ఖర్చు పరిమితులు

**గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష.**





కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్)-జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపిటీసీ, సర్పంచ్ అభ్యర్ధులు, రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి, డీపిఒ రాంబాబు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు, వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ అభ్యర్ధులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్ధులు రూ.4 లక్షలు, ఎంపిటీసీ అభ్యర్ధులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్ధులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50వేలు వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు. డీపిఒ రాంబాబు మాట్లాడుతూ అభ్యర్ధులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్ధుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ (ఎం) సత్యనారాయణ, సిపిఐ (ఎంసి) గౌరీ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని పలు గ్రామాలలో సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు సోమవారం నిర్వహించినట్లు వైద్య అధికారి కందుల దినేష్ తెలిపారు. మండలంలోని రామచంద్రుని పేట, సింగ్యా తండా, గంగారాం, తడకలపూడి, సంపత్ నగర్ లలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి, మలేరియా ,డెంగ్యూ, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న బాధితులకు మందులు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ రుక్సానా ,ధరణి ,అమూల్య, వీరభద్రమ్మ ,ఆశ కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బంధాల బలోపేతానికి అలయ్..బలయ్ - ఎస్.జె.కె.అహ్మద్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలంతా కలిసి మెలిసి ఉండే విధంగా, హిందూ%-%ముస్లింల మధ్య సోదరభావం పెంపొందించే వేడుక 'అలయ్..బలయ్' అని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ అన్నారు. 'గ్యార్వి షరీఫ్' సందర్భంగా ఎస్.జె.కె.అహ్మద్ ఇంట ప్రతి ఏటా అలయ్.బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో ఘనంగా గ్యార్వి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలన్నారు. తమ పొరుగువారి పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని అన్నారు. ప్రజలంతా ప్రేమ, శాంతి, స్నేహపూర్వకంగా ఉండి మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. మత సామరస్యం, శాంతి కొరకు పాటుపడాలని కోరారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు పమ్మి రవి, మందపాక విజయ్, షేక్ ఖాసిం, గాంధీ, నంది అవార్డు గ్రహీత రోషయ్య చౌదరి తమ పాటలతో అందరిని అలరించగా, యువతీ యువకులు సంతోషంగా ఆడి పాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్, పాండురంగాపురం పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ బండి ఎల్లారావు, సయ్యద్ అక్బర్, సయ్యద్ నుమాన్, అంజద్, మస్తాన్ ఖురేషి, ఇబ్రహీం, జిల్లేపల్లి స్టాలిన్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, కొమర్రాజు రాజు విజయ్, రసూల్, కొప్పుల సీతారాములు, వేలాద్రి, చిమ్మి నాయుడు,రమణ, సంతోష్, జిల్లేపల్లి అభిషేక్, హరి సాయిరాం, సమరసింహారెడ్డి, సాయి తేజ, అనిల్, మహిళలు సయ్యద్ నూర్జహాన్ పర్వీన్, జి.రమణమ్మ, సక్కుబాయి, హబీబ్ జాన్, ఆసియా, చాంద్ బి, నూర్జహాన్, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# బలమైన స్థానాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ

**-రాజకీయ విధానానికి లోబడే స్థానిక ఎన్నికల పొత్తులు**

**-విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) - బిజెపికి వ్యతిరేకంగా కలిసివచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వెల్లడించారు. సోమవారం స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ కూడా గందరగోళానికి దారితీసిందని ఆరోపించారు. ఎంపిటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలకు ఒకే షెడ్యూల్ ఇవ్వడం వలన గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని దీనిపై పునరాలోచించి ఒక ఎన్నిక పూర్తయిన తర్వాత మరొక ఎన్నికకు వెళ్లాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెళ్ళడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బీజేపీని ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు. బీజేపీ తో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు. భద్రాద్రి జిల్లాలో తాము 120 సర్పంచ్, 80 ఎంపిటీసీ, 8 ఎంపిపి, 6 జడ్పిటీసీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటున్నామని ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని, లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలియజేశారు. గతంలో సిపిఎం గెలిచిన స్తానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని ఆయన తెలియజేశారు. సిపిఎం అభ్యర్థులు గెలిచిన చోట సుపరిపాలన గ్రామాభివృద్ధి లక్ష్యంగా పరిపాలన ఉంటుందని, అది సిపిఎం గెలిచిన చోట నిరూపించామని ఆయన తెలియజేశారు. స్తానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమైన సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి మరణం

**-పార్దివదేహానికి నివాళులర్పించిన లకావత్ గిరిబాబు**

**-సంతాపం తెలిపిన స్నేహితులు,రాజకీయ నేతలు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - జూలూరుపాడు వాసి,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో డిఎస్పిగా విధులు నిర్వహిస్తున్న సబ్బతి విష్ణుమూర్తి గుండెపోటుతో మరణించారు. హైదరాబాద్లోని విష్ణుమూర్తి నివాసంలో ఆదివారం రాత్రి ఆకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో తుదిశ్వాస విడిచారు. సబ్బతి విష్ణుమూర్తి పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏసీపీ విష్ణుమూర్తి మరణం పట్ల ఆయన స్నేహితులు, సన్నిహితులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక వేత్తలు, సంతాపం వ్యక్తం చేసారు. విష్ణుమూర్తి కి భార్య, ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. విష్ణుమూర్తి పార్దివ దేహాన్ని సందర్శనార్థం హైదరాబాద్ నుంచి ఆయన స్వస్థలమైన జూలూరుపాడుకు తరలించారు. ఆయన అంతక్రియలు మంగళవారం జరుపబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



# హత్యకు గురైన పాపకొల్లు ముత్యాలమ్మ కాలనీ మహిళ

పత్తి చేనులో విగతజీవిగా పడి ఉన్న సునిత మృతదేహం
సునిత తల భాగంలో కత్తి గాయాలు







**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని పాపకొల్లు గ్రామం ముత్యాలమ్మ కాలనీ కి చెందిన ధరావత్ సునిత(37) అనే మహిళ హత్యకు గురైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం భర్త దారవత్ గోపి తొ కలిసి ద్విచక్ర వాహనంపై పొలం పనికి వెళ్లిందని,మధ్యాహ్నం గోపి ఇంటికి వచ్చిన గోపి కనిపించకుండా పోయాడని,సునిత రాత్రి ఎనిమిది గంటలు కావస్తున్నా... ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి వెళ్లి చూడగా పత్తి చేను గట్టుపై విగతజీవిగా పడి ఉండడాన్ని గుర్తించారు.సునిత మృతదేహం సమీపంలో కొటకత్తి,ఆమె తల,ముఖంపై భాగంలో కత్తితో నరికిన గాయాలు ఉన్నాయి.భర్త దారవత్ గోపి భార్యను కోట కత్తితో నరికి చంపి ఉంటాడనె అనుమానం వ్యక్తం చేస్తున్నారు...? మృతురాలు సునిత కు ఇద్దరు కుమార్తెలు,పెద్ద కూతురు గౌరి ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది.చిన్న కూతురు గీతాంజలి తొమ్మిదవ తరగతి చదువుతోంది.హత్య జరిగిన సమాచారం తెలిసిన జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి,ఎస్సై బాదావత్ రవి సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి మృతదేహం వద్ద పరిశీలించి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

## –రేంజర్ కిరణ్ కుమార్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– అభివృద్ధి మాటున ఇష్ట రాజ్యాంగ మండలంలో రాయపాడు ర్యాంపు నుంచి ఇసుక తోలకాలు నిర్వహిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సోమవారం ఇల్లందు ఇసుక ట్రాక్టర్లు తోలకాలు నిర్వహించారు. 4వ తేదీన ఇచ్చిన కూపన్లను దిద్దుబాటు చేసి సోమవారం ఇసుక ట్రాక్టర్లు లోడ్ చేసుకుని అక్రమంగా తరలిస్తున్న 8 ట్రాక్టర్లను ఆళ్లపల్లి ఎఫ్ ఆర్ ఓ రేంజర్ కిరణ్ కుమార్ పట్టుకొని సీజ్ చేశారు. అభివృద్ధి ఏమో కానీ వాగులల్లో ఇసుక తోలకాలు నిర్వహించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రాను రాను నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఈ విధంగా ఇసుక ర్యాంపులు నడపడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక కనుమరుగయ్యే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు.సంబంధిత అధికారులు రెవెన్యూ శాఖ నుంచి కూఫన్లు జారి చేయగా పంచాయతీ కార్యదర్శి కూపన్లు పరిశీలిస్తూ మార్పు చేర్పులు చేస్తున్నారా వారి కనుసనల్లోనే జరుగుతుందా ఇదంతాని అనుమానాలు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## నేడు పెద్దమ్మగుడిలో చండీహెూమం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహెూమం" మంగళవారం జరుపబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చండీహెూమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్ధిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.లు చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహెూమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హెూమం చేయబడును. హెూమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించాలని కోరారు.

## సత్యనారాయణ చిత్రపటానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇటీవల మరణించిన వల్లపిన్ని సత్యనారాయణ చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నివాళు లర్పించారు.సోమవారం వల్లపిన్ని సత్యనారాయణ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు వల్ల పిన్ని సత్యనారాయణ అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు.పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని తెలిపారు.సత్యనారాయణ కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వల్లపిన్ని ఆశయ సాధన కొరకు పార్టీలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఎస్కె నాగుల మీరా,యలంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు,యాస రోశయ్య,గుండె పిన్ని మధుసుదన్ రావు, గార్లపాటి వీరభద్రం, గుడిమెట్ల సీతయ్య, కొండ వీరయ్య,పాలెపు ప్రభాకర్, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, రోశారావు, రమణయ్య, సొసైటీ మాజీ చైర్మన్ పొలదాసు కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు నున్న కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి...పొదెం వీరయ్య





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలని డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాలులో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు.స్థానిక ఎన్నికలలో నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని కోరారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆ తరాన్ని..యువతరాన్ని అందరినీ సమన్వయం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. అనంతరం డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ కలిసి కట్టుగా పనిచేసి పినపాక నియోజకవర్గ స్థాయిలోని అన్ని స్థానాలు గెలిచి తీరుతామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర,నాగా సీతారాములు,తోట దేవీ ప్రసన్న, చందా సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కొరకు నిర్మిస్తున్న టాయిలెట్ లను పరిశీలించిన అధికారులు

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అశ్వారావుపేట యంఎల్ఏ జారే.ఆది నారాయణ ప్రత్యేక చొరవతో చంద్రుగొండ మండలంలో నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని, యం.పి.యు.పి.ఎస్ తిప్పనపల్లి , సుంకర బంజర దివ్యాంగుల టాయిలెట్స్ నిర్మాణం వంటి సివిల్ పనులను జిల్లా సమ్మిలిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్



కుమార్, ఏ.ఈ.రామ్ కుమార్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్శనలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.ఉప్పల్ రెడ్డి, ఐ.ఈ.ఆర్.పి ఎస్. శుభాకర్, స్పెషల్ ఎడ్యుకేటర్ సి.హెచ్ సురేష్ బాబు, సి.ఆర్.పిబి. సేవ్యా, కాంట్రాక్ట్ సూపర్ వైజర్ ఎస్.కె.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జిల్లా విద్యాశాఖ అధికారులు

**–దివ్యాంగుల కొరకు నిర్మిస్తున్న టాయిలెట్ ల పరిశీలన**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)జిల్లా విద్యాశాఖ అధికారులు మండలంలో సోమవారం పర్యటించారు.విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సైదులు,ప్లానింగ్ అధికారి సతీష్ లు సూరారం,జూలూరుపాడు ప్రాథమిక పాఠశాల లను పరిశీలించారు.జూలూరుపాడు లోని పెండ్యాల భాగ్యమ్మ మోమోరియల్ ప్రాథమిక పాఠశాల,సూరారం యుపిఎస్ లలో దివ్యాంగ పిల్లల కొరకు మంజూరైన ఫ్రెండ్లీ టాయిలెట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ టాయిలెట్ల భవన నిర్మాణంలొ నాణ్యత పాటించాలని,జిల్లా యంత్రాంగం సూచించిన నమూనాను పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలొ మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తప్పెట లక్ష్మీ నరసయ్య, స్కూల్ హెచ్ఎం నేతాజీ,ఐఆర్పి ఆర్ సాంబశివరావు,జె శ్రీను,ఉపాధ్యాయులు సీతారాములు, మహేష్ పాల్గొన్నారు.

